
నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
30 జనవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# మేరుగ వర్సెస్ బిఎన్

## స్థానికేతురుడు, స్థానికుడు అనే అంశంపై ప్రచారం
## వీరిద్దరి మధ్య తీవ్రతరంగా కొనసాగనున్న పోటీ
## అంచనా వేస్తున్న నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: రోజురోజుకు ఎన్నికల వేడి పెరిగిపోతూ ఉండగా, సంతనూతలపాడు నియోజకవర్గంలో దళిత సామాజిక వర్గాలకు చెందిన ఇద్దరు విద్యాధికుల మధ్య పరస్పరమైన పోటీ కొనసాగుతుందని నియోజకవర్గ ప్రజలు అంచనాలు వేస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో విస్తారమైన ఆర్థిక వనరులు సమకూరే అంశాలు ఉన్నాయి. దీంతో అందరి దృష్టి సంతనూతలపాడు నియోజకవర్గంపై ఉంది. నియోజకవర్గం రిజర్వు కావటంతో ప్రధాన పార్టీలైన వైకాపా, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అగ్రనేతల కనుసన్నల్లో ఉండే అభ్యర్థులను పోటికి దించనున్నారు. వీరిలో అధికార పార్టీ సమన్వయకర్తగా ఉన్న మేరుగ నాగార్జున, బాపట్ల జిల్లాకు చెందిన ఆయన రాష్ట్ర మంత్రిగా, ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా కొనసాగుతున్నారు. ఈయన అధికార యంత్రాగాన్ని ఉపయోగించుకొని నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యల తక్షణ మార్గాలను చేపట్టి నియోజకవర్గ ప్రజలకు దగ్గర కావాలని దూకుడును ప్రదర్శిస్తున్నారు. మండలాల వారిగా రాజకీయ విశ్లేషకుల అంచనాల ప్రకారం పార్టీలోని అసంతృప్తులు, నియోజకవర్గంలోని ముఖ్యనేతల సహకారం అందుబాటులో లేకపోవటం అనేకారణాలతో విజయావకశాలు క్లిష్టంగా ఉంటాయని విశ్లేషిసున్నారు. ఇప్పటికే మేరుగ నాగార్జున రాజకీయ జీవితంలో మంత్రి పదవితో పాటు ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేసి ఉన్నారు. అందుచేత గెలిస్తే మరోసారి మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆ గెలుపు కోసం వివిధ ప్రణాళికలతో ప్రచారంలో దూసుకెళుతున్నారు.





బి.ఎన్.విజయకుమార్ తెలుగుదేశం పార్టీలో అగ్రనేతకు అత్యంత నమ్మకమైన వ్యక్తిగా ముద్రపడి ఉన్నారు. 2009లో కాంగ్రెస్‌పార్టీ నుంచి శాసనసభ్యునిగా ఇదే సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. తదుపరి రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రత్యేక పరిస్థితుల వల్ల 2014లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వల్ప ఓట్లు తేడాతో ఓటమి పాలైనారు. 2019లో చంద్రబాబు బి.ఎన్.విజయకుమార్‌పై ఉన్న నమ్మకంతో మళ్లీ అవకాశం కల్పించారు. కానీ నియోజకవర్గంలో విజయం సాధించలేకపోయారు. అయినప్పటికి 2009 నుండి నేటి వరకు నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని, కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ అదిష్టానం పిలుపు నిచ్చే పార్టీ కార్యక్రమాలను స్థానిక నాయకులు చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సమయాన్ని కేటాయిస్తూ సుడిగాలి పర్యటనను నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓట్లు అత్యధికంగా టిడిపికి పోల్ అయ్యేలా కింది నాయకత్వాలతో సమన్వయపరచుకుంటూ కృషి చేశారు. దీంతో అధిష్టానం బి.ఎన్.విజయకుమార్‌పై నమ్మకంతో మరోసారి 2024 సంతనూతలపాడు అభ్యర్థిగా విజయకుమర్ కొనసాగుతారని పార్టీ నాయకత్వం అంగీకరిస్తుంది. ప్రస్తుతం ప్రభుత్వ వ్యతిరేకతను టిడిపికి అనుకూలంగా మార్చుకొని జనసేన పార్టీతో సాన్నిహిత్యం కొనసాగుతూ నియోజకవర్గంలో జనసేన ఓటింగ్ శాతాన్ని టిడిపికి అనుకూలంగా మలచుకోవాలని వివిధ రకాల వ్యూహాలతో ముందుకు వెళుతున్నారు. 15 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఉంటున్న పరిచయాలతో ఓటర్లును ఆకర్షిస్తున్నారు.

సంతనూతలపాడు నియోజక వర్గంలో వివిధ పార్టీలు, స్వతంత్రులు పోటీ చేసినా ప్రధానంగా అధికార పార్టీ వైసీపీ అభ్యర్థి మేరుగ నాగార్జున, తెలుగుదేశం అభ్యర్థులైన బి.ఎన్. విజయకుమార్‌ల మధ్యే పోటీ కొనసాగుతుంది. ప్రధానంగా సంతనూతలపాడు నియోజకవర్గంలో జిల్లాలో స్థానికేతరుడు, స్థానికుడు అన్న ప్రచారం హోరెత్తుతుంది.





# నేనున్నానంటూ.. నిజం గెలవాలంటూ..

## మృతుల కుటుంబాలకు ధైర్యం నింపేందుకు నారా భువనేశ్వరి రాక
## నేడు బాపట్ల పార్లమెంట్ పరిధిలో పర్యటన
## రేపల్లె, పర్చూరు నియోజకవర్గాల్లో పరామర్శలు
## తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి

పర్చూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో కలత చెంది మృతి చెందిన కుటుంబాలకు భరోసా కల్పించేందుకు నేనున్నానంటూ... నిజం గెలవాలంటూ... నారా భువనేశ్వరి బాపట్ల పార్లమెంట్ పరిధిలో ఈనెల 30న పర్యటిస్తారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేసిన చంద్రబాబు అక్రమ అరెస్టుతో రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది కలత చెంది ఆందోళనతో మృతి చెందారని పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో మరణించిన ఆయా కుటుంబాలకు ధైర్యం చెప్పేందుకు భువనమ్మ వస్తున్నారని మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఆమెకు అండగా నిలవాలన్నారు. చంద్రబాబు రాష్టానికి భరోసా ఇస్తారనే నమ్మకంతో ఉన్న అనేకమంది గుండె పగిలి మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. గత ఏడాది చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజమహేంద్రవరంలో సత్యమేవ జయతే దీక్షలో చంద్రబాబు అక్రమ అరెస్టుతో మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటానని భువనమ్మ మాట ఇచ్చారన్నారు. నేను ప్రజలతో ఉంటా పోరాడుతా అన్నారని ఆ మాట ప్రకారం నిజం గెలవాలని మిగతా 3లో





# గిద్దలూరు తెదేపాలోకి వలసల పరంపర

## జగన్‌ను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధం: ముత్తుముల - ముత్తుముల సమక్షంలో 120 కుటుంబాలు తెదేపాలో చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. కంభం, చిన్న కంభంలో పర్యటించిన ఆయన సమక్షంలో గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బండారు నెమిలిగుండం, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల పుల్లయ్య, జలపాటి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ జలపాటి లీలావతి, జలపాటి లోకేష్, మాజీ వార్డు మెంబర్ దేమా బాలమ్మ ఆధ్వర్యంలో నలుగురు వార్డు మెంబర్లతో సహా 120 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని టీడీపీలో చేరిన వార్డు మెంబర్లు పందనబోయిన పద్మ, దొడ్డా లక్ష్మమ్మ, శెట్లెం ప్రసాద్, గొంగటి నాగ మణి, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు, చిన్న కంభం తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాకు పట్టం కడితేనే భవిష్యత్తు

## అభివృద్ధికి బాటలు వేసుకుందాం
## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం
## 45వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'
## 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ'

12 లో...



## రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన అర్జీదారులకు అల్పాహారం అందించే సేవలకు గోపాలకృష్ణ మూర్తి ధర్మపత్ని నాగమణి దంపతులు సహకరించారు. కలెక్టరేట్ వద్ద వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీ దారులు రెడ్ క్రాస్ సేవలను అభినందించారు..300 లబ్ధిదారులకు ఆహారం పంపిణీ చేయటం జరిగింది నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నారాయణ భట్టు, రమణబాబు, సత్యనారాయణ రాజు, బుర్లె రామ సుబ్బారావు, వేణు, గోపీ తదితరులు పాల్గొన్నారు.

## మతి భ్రమించి మాట్లాడుతున్న వైసీపీ నాయకులు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఏపీసీసీ అధ్యక్షురాలైన వైఎస్ షర్మిల అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వైసీపీ నాయకులు మతి తప్పి,మతిలేని మాటలు మాట్లాడు తున్నారని కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్య క్షులు యార్లగడ్డ గోపి విమర్శించారు. సోమవారం వేమూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపి మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలైన వైఎస్ షర్మిల రాష్ట్రంలో ని అన్ని ఉమ్మడి జిల్లాలలో పర్యటిస్తూ ఈ పర్యటనలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వింటూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జరిగిన సంఘటనను, వాస్తవాలను ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్న సంద ర్భంలో ఇప్పటివరకు ఎవరికీ భయపడని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ కోటకు బీటలు వారు తుందనే భయంతో, వైఎస్ షర్మిల అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వైసీపీ నాయకులు,కార్యకర్తలతో ఆమె వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేపిస్తున్నారని ఇటు వంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. ఇంకోసారి వైఎస్ షర్మిల వ్యక్తిగత జీవిత ంపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్య కర్తల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుం దని హెచ్చరించారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన జగన్మో హన్ రెడ్డి, షర్మిల రెడ్డి స్పందించే బాణాలకు తట్టు కోలేక తన పార్టీ వారితో,తన పేపర్లో దాడి చేస్తున్నా రని విమర్శి ంచారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా రానున్న సార్వ త్రిక ఎన్నికల్లో వైయస్ షర్మిల సారధ్యంలో రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ విజయ దుందిబి మోగిస్తుందని ధీమా వ్యక్తం జేశారు.

## ఫిర్యాదు దారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి: బాపట్ల జిల్లా ఎస్పీ



బాపట్ల,మేజర్‌న్యూస్: ఫిర్యాదు దారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. జనవరి 29న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 58 మంది ఫిర్యాదీదారులు వచ్చి, వారి సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించు కున్నారు. ఎస్పీ ఫిర్యాది దారుల సమస్యలను విని, వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే వాటి పై చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు వారికి ఉన్న సమస్యల పరిష్కారానికి పోలీస్ అధికారులను ఆశ్రయించి నప్పుడు వారి సమస్య పరిస్కారం అవుతుందనే ధైర్యాన్ని వారిలో పెంపొందించి, చట్టపరిధిలో వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. ఫిర్యాది దారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరించినా, సమస్యల పరిష్కరంలో జాప్యత చూపిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ మురళీ కృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన అర్జీలు గడుపులోగా సంబంధిత అధికారులు పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. స్పందన కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశం మందిరంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు.వారి పరిది లోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు.స్పందన, జగనన్నకు చెబుదాం వెబ్ పోర్టల్ లో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. చీరాల ఆర్డీవో పరిధిలో 6 అర్జీలు పెండింగ్ లో ఉండడంపై వీక్షణ సమావేశం ద్వారా ఆయన సమీక్షించారు. అలాగే వివిధ శాఖలో పెండింగ్ దరఖాస్తులపై ఆరా తీశారు. నమోదయ్యే అర్జీలకు గడువులోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆయన ఆదేశించారు. తదుపరి వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించిన బ్రోచర్లు, 2024 డైరీ, క్యాలెండర్ లను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులను రిజిస్ట్రేషన్ ఫ్రీ అనడం మోసపూరిత చర్య: రమాదేవి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎన్నికల ముందు ప్రభుత్వం ఇళ్ళు రిజిస్టేషన్ పేరుతో కొత్త పక్రియ తేరాతీసి హడావిడి చేస్తు జగన్ అన్నా కాలనీలో మోలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. బాపట్ల ప్రజా సంఘాల కార్యాలయంలో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ముందు ఇళ్ళు రిజిస్ట్రేషన్ అదనంగా ఉపయోగం ఉచితంగా చేస్తున్నాము మా ప్రభుత్వం ఒక రూపాయ కూడా తీసుకోకుండా చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని వాస్తవానికి ఇళ్ళు రిజిస్టేషన్ నిర్మాణం చేసుకొన్నా వెంటనే చేసి ఉండాలి,కానీ ఇప్పుడు ఏదో గొప్ప అని ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు,ఇళ్ళ పట్టాలు రద్దు చేస్తామంటే గత్యతరం లేక లక్షలు రూపాయల అప్పులు చేసి కట్టుకుంటే జగన్ అన్నా కాలినీలో రోడ్లు, మంచినీళ్ళు, విద్యుత్ లాంటి మోలిక సదుపాయాలు కల్పించకుండా మోసం చేసిందని కనీసం ఎన్నికల ముందు అయినా మీ ప్రభుత్వంలో ప్రజలుకి నివాసానికి అవసరమైన మోలిక సదుపాయాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సీహెచ్.గంగయ్య మాట్లాడుతు తుఫాన్ బాపట్ల జిల్లాలో తీరం దాటితే ముఖ్య మంత్రి పర్యటన చేసి రైతులు అందరినీ ఆదుకుంటామని, సంక్రాంతి పండగ నాటికి నష్టం పరిహారం అకౌంట్స్ లో వేస్తాము అని హామీ ఇచ్చాడు దాని ఉసేలేదు,తీవ్రముంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో సిపిఎం కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, సిహెచ్.మణిలాల్, ఎన్.బాబురావు, సిహెచ్. మజుం దార్,ఆర్.వినోద్, కొండయ్య, కె.శరత్, టి. వెంకటేశ్వ ర్లు,బి. అగస్టిన్, హనుమంత రావు, పి.మనోజ్,బి.ఆర్య, టి.సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు ఆటలలో కూడా విద్యార్థులు పోటీ పడాలి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యతో పాటు ఆటలలో కూడా ప్రతిభ కనబరచాలని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఏడుకొండల రెడ్డి అన్నారు.13వ రాష్ట్రస్థాయి సిలబం( కర్ర సాము ) పోటీల్లో భాగంగా మండలంలోని పొన్నపల్లి గ్రామంలో గల ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చెందిన 8 9 10 12 తరగతి విద్యార్థులు ప్రతిభ కనబరిచారని చైర్మన్ పయనం ఏడుకొండలు రెడ్డి అన్నారు. సోమవారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావటం ఎంతో గర్వంగా ఉందన్నారు. టి.మేధో కీర్తిక ఎం. టే జన్ రెడ్డి వై. చేతన్ సాయికుమార్వై వై. రాఘవ సాయికుమార్ కె. ఈదేశ్ టి. తిరుమల కార్తికేయ రెడ్డి టి. హర్షవర్ధన్ రెడ్డి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ నర్గస్ క్వాజ్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. నాంచారయ్య లతో కలసి ఆయన విద్యార్థులను సర్టిఫికెట్ మెమోటాలతో సత్కరించి అభినందించారు. వచ్చే నెల 18 19 తేదీల్లో తిరుపతిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## తెలుగు సినీ సాహిత్య ధ్రువతార వేటూరి: డాక్టర్ ఎస్ శ్రీనివాస్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అలలు కదిలినా పాటే ఆకు మెదిలినా పాటే కలలు చెదిరినా పాటే కలత చెందినా పాటే అంటూ పాట గురించి అందరికీ అర్థమయ్యే రీతిలో అతి తేలిక పదాలతో నిర్వచించిన వేటూరి తెలుగు సినీ సాహిత్య ధ్రువతార అని సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన వేటూరి సుందర రామమూర్తి 88వ జయంతి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజాకవి వైద్య విద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ ప్రశంసించారు. వేటూరి రచనా శైలి ఒక వినూత్న ప్రక్రియగా కొనసాగిందని వేటూరి రచించిన రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకే అనే పాటకు జాతీయ అవార్డు లభించిందన్నారు .సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ మాట్లాడుతూ వేటూరి దాదాపు 500 చిత్రాలకు 5000 పాటలకుపైగా రచించారని అన్నారు. వేటూరి దైవభక్తి దేశభక్తి ప్రబోధాత్మక సందేశాత్మక ప్రణయ విరహ గీతాలు పండిత పామరులు అందరకూ అర్థమయ్యే రీతిలో రచించి తెలుగు సాహిత్య ప్రియులను అలరించారన్నారు .మల్యాద్రి రావు మాట్లాడుతూ వేటూరి సుందర మూర్తికి 8 నంది అవార్డులతో పాటు 14 అవార్డులు లభించాయన్నారు . ఈ సభలో ఆదం.షఫీ, ఎన్. కృష్ణ, ఎం.జాకోబ్, పువ్వాడ. వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి. శ్రీరామచంద్రమూర్తి, కస్తూరి. శ్రీనివాసరావు తదితరులు వేటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## నేడే భువనేశ్వరి చెరుకుపల్లి కి రాక



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన సేవ చేసేందుకు భువనేశ్వరి ముందుంటారని రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందిన చెరుకుపల్లి గ్రామానికి చెందిన కోట వెంకటేశ్వరరావు కుటుంబాన్ని మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు భువనేశ్వరి వారి కుటుంబాన్ని పరామర్శిస్తున్నారు. సోమవారం రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ శ్రీమతి భువనేశ్వరి పర్యటన చేసే ప్రాంతాన్ని పరిశీలించి బాధ్యత కుటుంబాలని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా ఆదుకోవటానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. మంగళవారం నిజం గెలవాలి అని కార్యక్రమంలో భాగంగా భువనేశ్వరి మేడం మనోవేదనతో మృతి చెందిన కోట వెంకటేశ్వరరావుకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని ఆయన తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, ఎం ఆర్ కె మూర్తి, కందుల వెంకటేశ్వరరావు, పి కుమారస్వామి, దివి శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, వీరంకి వెంకట శివ, పేరం శంకర్ బాబు, సొంటి కోటయ్య, సొంటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమం కోసం సీఎం జగన్ విశేష కృషి



మార్టూరు, మేజర్‌న్యూస్: ముస్లింల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశేష కృషి చేశారని బాపట్ల జిల్లా వర్క్స్ బోర్డ్ సెక్రెటరీ గడ్డం మస్తాన్వలి అన్నారు. సోమవారం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ముస్లింలకు చేసిన సంక్షేమ పథకాలు గురించి మసీదుల వద్ద బాపట్ల జిల్లా వర్క్స్ బోర్డ్ సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలి ఆధ్వర్యంలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మసీదుల ముత్తవల్లి మీరావలి ఎంపిటిసి కరిముల్లా, ఇమామ్ హుస్సేన్, హుస్సేన్ పాల్గొన్నారు.





# భవిష్యత్తుకు గ్యారెంటీ, ప్రజా వేదిక కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



దోర్నాల,మేజర్‌న్యూస్: దోర్నాల మండలం రామచంద్రకోట గ్రామం మరియు ఎస్సీ పాలెంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ ' కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ లిచంద్రబాబులి గారు ప్రవేశపెట్టిన లిమినీ మేనిఫెస్టోలి లో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక లిమహాశక్తిలి పథకం ద్వారా మహిళలకు మరియు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో లిసైకిల్ గుర్తుకులి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైల్వేలో 5696 అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాలు..

దేశవ్యాప్తంగా అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రంగం సిద్ధమైంది. మొత్తం 5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులను భర్తీ చేసేందుకు భారతీయ రైల్వే శాఖ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మెట్రిక్యులేషన్‌తో పాటు సంబంధిత ట్రేడులో ఐటీఐ లేదా మెకానికల్, ఎలక్ట్రి కల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ఇంజినీ రింగ్‌లో మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసి ఉండాలి.

రాత పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్, కంప్యూటర్ బెస్డ్ టెస్ట్ ద్వారా ఎంపిక ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ జనవరి 20 నుంచి ప్రారంభంకానుండగా.. ఫిబ్రవరి 19 వరకు ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం పోస్టులు : 5,696

అసిస్టెంట్ లోకో పైలట్

రీజియన్లు: జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్ తదితరాలు.

అర్హతలు : మెట్రిక్యులేషన్‌తో పాటు సంబంధిత ట్రేడులో ఐటీఐ లేదా మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటో మొబైల్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసి ఉండాలి.

ఎంపిక : రాత పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్, కంప్యూటర్ బెస్డ్ టెస్ట్ ద్వారా ఎంపిక ఉంటుంది.



వయసు: 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.

దరఖాస్తు : ఆన్‌లైన్‌లో

దరఖాస్తు ప్రారంభం : జనవరి 20

దరఖాస్తు చివరి తేది: ఫిబ్రవరి 19

వెబ్‌సైట్ : https://indianrailways.gov.in/

# సీఆర్‌పీఎఫ్'లో కానిస్టేబుల్ ఉద్యోగాలు..

కేంద్ర హోంశాఖ పరిధిలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) స్పోర్ట్స్ కోటా కింద గ్రూప్ 'సి' విభాగంలోని కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 169 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. పదోతరగతి ఉత్తీర్ణతతో పాటు నిర్ధిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. అలాగే సంబంధిత క్రీడాంశాల్లో అర్హత సాధించి ఉండాలి. స్పోర్ట్స్ ట్రయల్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరల ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఇక ఎంపికైన అభ్యర్థులు భారతదేశంలోని వివిధ ప్రాంతల్లో పని చేయవలసి ఉంటుంది.

మొత్తం కానిస్టేబుల్ పోస్టులు : 169

క్రీడా విభాగాలు : షూటింగ్, బాక్సింగ్, అథ్లెటిక్స్, ఆర్చరీ, రెజ్లింగ్ ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్, తైక్వాండో, వాటర్ స్పోర్ట్స్ కయాక్, కానో, జిమ్నాస్టిక్, జూడో, వుషు తదితరాలు.



జీతం : రూ.21,700 నుంచి 69,100 వరకు

అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతో పాటు నిర్ధిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. అలాగే సంబంధిత క్రీడాంశాల్లో అర్హత సాధించి ఉండాలి.

వయోపరిమితి: ఫిబ్రవరి 15 (2024) నాటికి 18 నుంచి 23 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఎంపిక ప్రక్రియ: స్పోర్ట్స్ ట్రయల్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాలు దరఖాస్తు రుసుము: రూ.100

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 15

వెబ్‌సైట్: www.crpf.nic.in

# నేనున్నానంటూ.. నిజం గెలవాలంటూ..

మొదటి పేజీ తరువాయి కార్యక్రమంతో భువనేశ్వరమ్మ ఆయా కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారన్నారు. ఈనెల 30న బాపట్ల పార్లమెంట్ పరిధిలో నిజం గెలవాలని కార్యక్రమాన్ని భువనేశ్వరమ్మ నిర్వహిస్తున్నారని తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద ఉదయం 11:30 కు బయలుదేరి రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లికి 1.50 గంటలకు చేరుకుంటారని తెలిపారు. అక్కడ నుంచి 2.10కి ఆరుంబాక చేరుకుంటారని, అక్కడ 40 నిమిషాలు భోజనం విరామం తీసుకుంటార న్నారు. అక్కడ నుంచి బాపట్ల, జమ్ములపాలెం, రేటూరు, అప్పాపురం, కాకుమాను, పెదనందిపాడు మీదుగా 4:30 గంటలకు పర్చూరు నియోజకవర్గ చిననందిపాడు చేరుకుంటారన్నారు.అక్కడ మువ్వా సింగారావు నివాసానికి చేరుకుంటారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతారని తెలిపారు. అక్కడి నుంచి పర్చూరు మీదుగా సాయంత్రం 5.30 గంటలకు యద్దనపూడి చేరుకుంటారని వివరించారు. అక్కడ మృతి చెందిన టెక్కెం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తారన్నారు. అనంతరం మార్టూరు మీదుగా ఒంగోలు చేరుకుంటారని తెలియజేశారు.

# ఐక్య మాత్యం తో పని చేసి జగనన్నను సి.యం చేద్దాం

## యంపిపిని కలసిన బూచేపల్లి



ముండ్లమూరు మేజర్‌న్యూస్. నియోజకవర్గం లో ఉన్నాది ఒక్కటే వర్గం అని అది జగనన్న వర్గం అని చిన్న చిన్న మనస్పరదలు ఉన్నా అందరం ఐక్య మాత్యం తో పని చేసి జగనన్న ని ముఖ్యమంత్రి చేద్దాం అనిమాజీ ఎమెల్యే, దర్శి వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. యంపిపి సుంకర సునీత బ్రహ్మ రెడ్డి ని మారెళ్ల లో సోమవారం బూచేపల్లి కలిశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే సర్దుకొని పోయి వైకాపా అధికారం లోకి మళ్ళీ తీసుకువద్దామన్నారు. శివ ప్రసాద్ రెడ్డి ని యంపిపి దంపతులు సన్మానించారు.

# వేప చెట్టుకు పాలు

## ఆసక్తిగా తిలకించిన నగర ప్రజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని అరవై అడుగుల రోడ్డు చివరిలో ఉన్న వేప చెట్టు నుండి పాలు కారాయి. దీంతో స్థానిక ప్రజలు ఆశ్చర్యానికి లోనైయ్యారు. వేప చెట్టు నుండి దారలుగా వస్తున్న పాలును చూసేం దుకు నగర ప్రజలు అత్యధిక సంఖ్యలో అక్కడి వచ్చారు. ఆసక్తిగా ఈ వింతను తిలకించారు. చెట్టుకు దండ వేసి దండాలు పెట్టసాగారు.



## శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి పూజలో అశోక్ బాబు దంపతులు



అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వరికూటి అశోక బాబు అన్నారు. అమృతలూరు మండలం గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం అశోక బాబు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత అశోక్ బాబుకు ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికారు.స్వామి వారి పూజలు అశోక్ బాబు మరియు ఆయన భార్య గొల్లపూడి లక్ష్మి,కుమారులు గౌతమ్,శ్రీతేజస్ లు పాల్గొన్నారు. అనంతరం అశోక్ బాబు గోవాడ గ్రామంలో కాఫీ విత్ మై లీడర్స్ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యటించారు.గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈయన వెంట పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్ జగన్: ఈ ఊరి గణేష్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైయస్ జగన్ ఆదేశాల మేరకు సిద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు విశేష ఆదరణ లభిస్తుందని రేపల్లె నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు.చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ఏ ఇంటికి వెళ్లినా అవ్వాతాతల ముఖంలో ఆనందం కనిపిస్తుందన్నారు. సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్ జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలం దరూ సిద్ధంగా ఉన్నారన్నారు.ప్రచారంలో డాక్టర్ గణేష్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.సుమారు 2,000 మం దితో భారీ ర్యాలీ నిర్వహించడంతో సీఎం జగన్, డాక్టర్ గణేష్ నినాదాలతో గుళ్ళపల్లి మారుమోగిపో యింది. ప్రతిపక్షాలు ఇంకా పొత్తుల గురించి ఆలోచిస్తుం టే సీఎం జగన్ మాత్రం 175 నియోజకవర్గాలలో గెలుపే లక్ష్యంగా సిద్ధం పేరుతో ముందుకు వెళుతున్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఈవూరు కేశవతి, రేపల్లె మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఉల్లంగుంట శ్రీరామ మూర్తి, డాక్టర్ ఈవూరు సృజన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26 వ రోజుకు చేరిన న్యాయవాదుల రిలే నిరహార దీక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: చీకటి చట్టాలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ రేపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 26 వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో జి.వెంకటేశ్వరరావు, రేవు నాగరాజు,పి.శ్రీనివాసరావు, కె.సంజయ్,లు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాల రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో నిరంకుశ పాలన కొనసాగిస్తుందని , ఇటువంటి చర్యలను బేషరతుగా మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ,న్యాయవాద గుమస్తాలు, ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజా వ్యతిరేఖ ప్రభుత్వాన్ని సాగనంపుదాం

### తిరుమలశెట్టి శ్రీను టిడిపి బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వేగేశన నరేంద్ర వర్మ సారధ్యంలో పార్లమెంట్ ఎస్టీ బీసీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో వైసిపి పాలనలో గిరిజనులకు జరిగిన అన్యాయంపై బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుమల శెట్టి శ్రీను మాట్లాడుతూ గిరిజనులు ఎంతో ఆశతో 2019న 80% గిరిజనులు వైసిపి ప్రభుత్వాన్ని గెలిపిస్తే చివరకు నిరాశ మిగిలించింది ఈ ప్రభుత్వం. గిరిజనుల కోసం జగన్ రెడ్డి పాదయాత్రలో ఇచినటువంటి హామీలు ఒక్కటి కూడా నెరవేర్చకుండా తీరని అన్యాయం చేసింది.వైసిపి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 నుండి ఇంతవరకు ఒక్క సంక్షే మ పథకం పెట్టలేని, చేతకాని అసమర్థ ప్రభుత్వం.గతంలో టిడిపి ప్రభుత్వం గిరిజనుల కోసం అమలు చేసిన 16 పథకాలు వైసిపి ప్రభుత్వం రద్దు చేసింది.గిరిజన కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కింద గిరిజనులకు ఒక్క రుణం ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసింది.రాష్ట్రంలో వైసిపి పాలనలో గిరిజన ప్రజా సంస్థలైన ట్రైకార్ , గిరిజన సహకార సంస్థ ,గిరిజన సలహా మండలి, ఐటిడిఎ నిధులు, పి టి జి నిధులన్నీ పక్కదారి పట్టించి గిరిజనులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా తీరని ద్రోహం చేసింది.ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 5355 కోట్ల రూపాయలు డారిమల్లించి గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి లేకుండా చేసింది. ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వంలో దాడులు, అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి.రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ జగన్ జేబు సంస్థ గా కమీషన్ల కోసమే పని చేస్తుంది. గిరిజనులకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులలో మొండి చెయ్యి చూపించాడు. రాష్ట్రంలోనీ గిరిజనుల అభివృద్ధి కోసం,రాష్ట్ర పునర్నిర్మాణ కోసం టిడిపినీ అధికారంలోకి తీసుకు రావడానికి గిరిజనులు అంతా కృషి చేస్తాం,చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రి గా చేసుకోవడమే లక్ష్యంగా పని చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపా ధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు, పార్లమె ంట్ ఎస్టీ సెల్ కార్యదర్శులు నంబూరి ఏడుకొండలు, అడ్డూరీ వెంకటేశ్వర్లు, ఇండ్ల శ్రీనివాస రావు,మండల ఎస్టీ సెల్ నాయకులు పాలపర్తి శ్రీను,కట్టా సుజాత, శంకర్, నక్కా వెంకటేశ్వరరావు, గున్నం అంకమ్మ రావు, వీరయ్య ,నాంచారయ్య, రామకృష్ణ , వెంకయ్య, బల్లాని నాగరాజు, తలపల శివ, అంకమ్మ రావు, కోమరగిరి అంకమ్మ రావు, గంధం శ్రీను, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజుల జాతీయ సదస్సు





బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, ఆద్వర్యంలో ఆరంభమైన జాతీయ సమావేశం 2024 జనవరి 29 నుండి జనవరి 31 వరకు బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సినర్జీస్ ఇన్ కెమిస్ట్రీ, మెటీరియల్ సైన్స్ మరియు క్వాంటం కంప్యూటర్స్ - 2024 అనే అంశంపై 3 రోజుల జాతీయ సదస్సు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కాన్ఫరెన్స్ సావనీర్ను బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస రావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ సదస్సు ఖచ్చితంగా పరిశోధకులకు, విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ప్రిన్సిపల్, డా.నజీర్ షేక్ మాట్లాడుతూ, ఈ రకమైన ఇంటర్ డిసిప్లినరీ అంశాలు వైశిష్ట్యమైన శాస్త్రీయ ఆవిష్కరణలకు దారితీస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమ కన్వీనర్ డా. సిహెచ్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సదస్సుకు దాదాపు 125 మంది సభ్యులు నమోదయ్యారని, 50 సారాంశాలు ప్రజెంటేషన్ కానున్నాయన్నారు. కాన్ఫరెన్స్ మొదటి సెషన్లో, ఐఐటి, మద్రాసు, ప్రొఫెసర్ జి.రంగారావు, గ్రీన్ హైడ్రోజన్ యొక్క ఫొటోకెమికల్ మరియు థర్మోకెమికల్ ఉత్పత్తికి సంబంధించిన పదార్థాలపై ఉపన్యాసం ఇచ్చారు. కాన్ఫరెన్స్ రెండవ సెషన్లో, హైదరాబాద్లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన సైంటిస్ట్ డాక్టర్ సూర్య ప్రకాష్ సింగ్, మాలిక్యులర్ ఇంజినీరింగ్ చేసిన రంగులు, నిర్మాణం నుండి పనితీరు వరకు ఉపన్యాసం ఇచ్చారు. ఆ తర్వాత రీసెర్చ్ స్కాలర్ల మౌఖిక ప్రదర్శనలతో మొదటి రోజు సెషన్ ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు-1 దొప్పలపూడి.రామమోహన్ రావు, ఉపాధ్యక్షుడు-2 గెల్లి దెలిప్ కుమార్, సంయుక్త కార్యదర్శి కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకృష్ణారావు, డీన్స్, అసోసియేట్ డీన్లు, కో-కన్వీనర్ డా.వి.మాధవరావు, మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.కె.ప్రసాదరావు,, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ మరియు విద్యార్థులు ఈ కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు అవగాహన



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలోని ఆర్.బి.కె.లో మొక్కజొన్న రైతులకు మండల వ్యవసాయ అధికారి యం.డి ఫరుక్ అవగాహనా కల్పించారు. జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా రైతులకు సోమవారం అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఎఓ. మాట్లాడుతూ మొక్క జొన్న సాగు చేసిన రైతులకు ఎన్.ఎఫ్.జి.యం పథకంలో ఎంపిక చేసిన రైతులకు రాయతీ ద్వారా పురుగు మందులు అందించటం జరుగుతుంది అన్నారు. చేపట్టవలసిన సస్య రక్షణ చర్యలు గురుంచి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంబూరి యేసు, వి.ఎ.ఎ ప్రదీప్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం



దర్శి, మేజర్‌న్యూస్: రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా దర్శి రవాణా శాఖ కార్యాలయంలో కంటి వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. డ్రైవర్లుకు డాక్టర్ గీత పద్మ కంటి పరీక్షలు నిర్వహించారు. 80మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కళ్ళ జోళ్ళు అవసరమైన వారికి రిఫరు చేసి మిగిలిన వారికి చుక్కల మందును ఫ్రీగా అందచేశారు. లయన్స్ క్లబ్ తరుపున వెలనాటి స్వాములు ఆధ్వర్యంలో యం.వి.ఐ పి.రవికుమార్ చుక్కలు మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాడపాకుల బాలు, అప్పికట్ల ఆదినారాయణ, కోట హనుమంతు రావు, రెడ్డిమాస్ రాఘవులు, జి.శ్రీను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా క్రీస్తు సంఘం చర్చి ప్రతిష్ట





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి పంచాయితీ లోని రామయ్య వికలాంగుల కాలనీ లో నూతనంగా క్రీస్తు సంఘం చర్చి ప్రతిష్ట కార్యక్రమంలో బ్రదర్ జొన్నలగడ్డ బెంజిమన్ పాల్గొని ప్రారంభించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య తో కలిసి బాపట్ల మండల వైసీపీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, బాపట్ల ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు మరియు బాపట్ల మండల వైసీపీ జేఏసీ కన్వీనర్ వడ్డెముక్కల డేవిడ్, బాపట్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గవిని కృష్ణమూర్తి తదితరులు పాల్గొని అక్కడ వున్న 100 మంది చిన్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పలకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి సహకారంతో చిన్నపిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేయటం జరిగిందని చల్లా రామయ్య విలేఖరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెదుళ్ళపల్లి ఎంపీటీసీ కుంచాల శ్రావణి, క్రీస్తు సంఘం చర్చి సంఘ కాపరి కె. రవికుమార్ మరియు దైవజనులు, సంఘ పెద్దలు గుంజి ఏడుకొండలు, భోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వేమా జయరాజు, టి. వెంకటేశ్వరరావు మరి కొంతమంది విశ్వాసులు పాల్గొన్నారు.

## బొందలపాడులో భవిష్యత్ గ్యారెంటీ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి సోమవారం మార్కాపురం మండలంలోని బొందలపాడు గ్రామంలో 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. జగన్ ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి అరా చకాలను వివరిస్తూ సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభు త్వం రావాలని 2024 సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఠా కార్మికులు తహసిల్దార్‌కు వినతి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చౌక ధరల దుకాణాలకు పౌర సరఫరాల శాఖ ద్వారా అందించబడుతున్న బియ్యం మార్కాపురం నుండి లారీల ద్వారా వస్తుంటాయి గత 40 సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దాని అనుబంధ సంస్థ ఏ.ఐ టి.యూ.సి ఆధ్వర్యంలో సోమవారం దోర్నాల నటరాజ్ ముఠా కార్మికులు బియ్యం దించే కూలీలుగా పనిచేస్తుండగా ఇటీవల జగన్మోహన్ రెడ్డి గవర్నమెంట్ సదరు బియ్యాన్ని సరఫరా చేయుటకు కాంట్రాక్టుకు అప్పజెప్పింది. ఆ కాంట్రాక్టర్ ద్వారా బియ్యం సరఫరా జరుగుతుండగా మార్కాపురానికి సంబంధించిన ఎత్తుడు కూలీలైన వారు మాకు రావలసిన దింపుడు కూలి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వారితో మాట్లాడి మా సమస్య పరిష్కరించాలని దోర్నాల తహసీల్దార్ వేణుగోపాల్ రావు, దోర్నాల ఎస్సై అంకమ రావుకు లిఖితపూర్వకంగా విన్నవించుకోవడం జరిగింది. ఈ విషయంపై విచారించి తగు చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి మానేపల్లి విస్వరూపచారి, నటరాజ్ ముఠా కార్మిక సంఘ ప్రెసిడెంట్ డి.మస్తాన్, మద్దయ్య, 50 మంది ముఠా కార్మికులు, దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ పూర్ణకంటి తిరుమలయ్య, ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## యంఆర్‌పియస్, ఎంయస్‌పి నూతన కమిటీలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి నూతన కమిటీలను కందుకూరు నియోజకవర్గం మహాజన సోషలిస్ట్ పార్టీ ఇంచార్జీ రావినూతల.ముత్తు మాదిగ అధ్యక్షతన స్థానిక మాదిగ పల్లెలో ఆదివారం రాత్రి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డివిజన్ అధ్యక్షుడు దేవరపల్లి బిక్షాల మాదిగ, జడ రాములు మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని గత 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో త్వరలో మాదిగల చిరకాల స్వప్న మైన ఎస్సీ వర్గీకరణ సాధించుకోబోతున్నామని వారు తెలిపారు. రాబోవు రోజుల్లో మహాజన సోషలిస్టు పార్టీ మరింత శక్తిని పుంజుకుని అన్ని రాజకీయ పార్టీలకు కేంద్ర బిందువుగా మారబోతుందని వారు తెలిపారు. ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షుడిగా రావినూతల సతీష్ మాదిగ, ఉపాధ్యక్షుడుగా పున్నేపల్లి పేరయ్య మాదిగ, ఎం.ఎస్.పి మండల అధ్యక్షుడు కరేటి గోపాల్ మాదిగ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## షరీఫ్‌కు ఘన సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కోటగడ్డ పిహెచ్సి డాక్టర్ షరీఫ్‌ను రాష్ట్ర స్థాయిలో ఆయుష్మాన్ భారత్ పథక నిర్వహణకు గాను రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రభుత్వ ఆస్పత్రులకు అవార్డులు ప్రకటించడం జరిగినది. ఇందు మూలంగా గిద్దలూరు పట్టణ ప్రాథమిక వైద్యశాలకు జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం నాడు జిల్లా స్థాయిలో అవార్డ్ ను ప్రకటించడం జరిగింది. ఈ అవార్డు ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వైద్యాధికారి డా.మహబూబ్ షరీఫ్ అందుకొన్న కారణంగా పిహెచ్సి సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్ సుధారాణి, రాజేశ్వరి, ఎ.ఎన్.ఎం.లు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్‌లు ఘనంగా సన్మానించారు.

# ఆడుదాం ఆంధ్రలో క్రీడాకారులకు మొండి చెయ్యి

- క్రీడాకారులను అవమానపరచడం ఎంతవరకు సమంజసం
- ప్రైజ్ మని అకౌంట్ లో వేస్తామంటే ఎలా...?
- జిల్లా స్థాయికి పెదవి విరుస్తున్న క్రీడాకారులు



రేపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటం కోసమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పెట్టారే కానీ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడానికి కాదని క్రీడాకారులను అవమానపరచడానికే ఇలాంటి ప్రోగ్రాములు ఏర్పాటు చేయడం క్రీడాకారుల పట్ల ప్రజా ప్రతినిధులకు అధికారులకు చులకన భావన ఉందని క్రీడాకారులు ఆరోపిం చారు.ఇప్పటికే అలసిపోయాం, క్రీడలపై ఉన్న ఆసక్తితో సౌకర్యాలు కల్పించక పోయినా, రవాణా ఛార్జీలకు అప్పులు చేసి ఆడాం ప్రైజ్ మని అడిగితే అకౌంట్ లో వేస్తామంటున్నారు. ఇదేనా ఆడుదాం ఆంధ్ర అంటూ క్రీడాకారులు పెదవి విరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులు ప్రైజ్ మనీ కోసం మండల అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో ఆందోళన చెందాల్సిన దుస్థితి నెలకొంది. వివరాల ప్రకారం నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్లో ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు షటిల్, బాల్ బ్యాట్మెంటన్ కబడ్డీ పోటీ లలో పాల్గొన్నారు. అయితే క్రీడలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు వీక్షకుల కు కు, క్రీడాకారులుకు సరైన సౌకర్యా లు కల్పించడం లో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వెలుగుతున్నాయి. కూర్చోవడానికి గ్యాలరీలు లేవు తాగటానికి నీళ్లు లేవు క్రీడాకారులకు క్రీడా గ్యాలరీలు కూడా ఏర్పాటు చేయలేదు. అయినా క్రీడల పై ఉన్న మక్కువతో చాలా మంది క్రీడాకారులు క్రీడల్లో పాల్గొన్నారు. ప్రైజ్ మనీ కింద ప్రభుత్వం ప్రకటించిన నగదు అందించడంలో అధికారులు చేతులెత్తేశారు. నిజాంపట్నం మండలానికి చెందిన వాలీబాల్ కబాడీ క్రీడల జట్లకు ప్రాతినిధ్య వహించిన శ్రీనివాస రావు శేషగిరి అనే క్రీడాకారులు తమ జట్టులతో విశేష ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. కబాడీలో పురుషులు, మహిళల విభాగంలో మొదటి స్థానంను, వాలీబాల్ లో మొదటి ప్లేస్ ను సాధించారు. ముందుగా ప్రకటిం చిన విధంగా క్రీడాకారులకు మొదటి బహుమతిగా రూ.35వేలు, రెండవ బహుమతిగా రూ.15 వేలు, మూడో బహుమతి రూ 5 వేల రూపాయలను ప్రకటించిన అధికారులు క్రీడలు ముగిసిన అనంతరం క్రీడాకారులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు మాత్రమే ఇస్తున్నట్టు అనౌన్స్ చేశారు. ప్రైజ్ మనీ కొరకు తమ అకౌంట్లు ఇవ్వాలని సూచించడంతో సదరు క్రీడాకారులు అసహనం వ్యక్తం చేశారు. ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుండి పోటీలలో పాల్గొనేందుకు రేపల్లె రావటం, వెళ్ళటం భోజన ఖర్చులు వగైరా కలుపుకొని ఒక్కొక్క క్రీడాకారుడికి 6 నుంచి 7వేల రూపాయలు ఖర్చులయ్యాయని వాపోయారు. కనీసం ప్రైజ్ మనీ ఇచ్చిన వాటితో సంతోషపడేవారుమని అవేమీ లేకుండా సర్టిఫికెట్లు ఇచ్చి జిల్లా జట్లకు వెళ్లాలని చెప్పటం బాధాకరమన్నారు. ఈ విషయంపై మండల పరిషత్ అధికారి శివ పార్వతిని వివరణ కోరగా క్రీడల నిర్వహణకు ప్రభుత్వం కేవలం 25 వేల రూపాయలు మాత్రమే కేటాయించారని చెప్పారు. ఉన్నతాధికారులు సూచన మేరకు ప్రైజ్ మనీని కూడా అకౌంట్లో వేస్తామని చెప్పడంతో అదే విషయాన్ని క్రీడాకారులకు చెప్పామన్నారు. దీంతో క్రీడాకారులు అసహనం వ్యక్తం చేశారని, తామేమి చేయలేమని చెప్పారు. గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ నియోజకవర్గస్థాయి ప్రైజ్ మనీనే తీసుకోలేకపోతున్నాం ఇంక జిల్లా స్థాయికి వెళ్లి ఎక్కడ తీసుకుంటాం. మండల స్థాయి అధికారులతోనే మాట్లాడలేని మేము జిల్లా అధికారులతో ఏం మాట్లాడతామని అసహనం వ్యక్తం చేశారు.

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి



రేపల్లె మేజర్ న్యూస్: ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కోసం రానున్న జూన్ నాటికి ఖాళీ కానున్న వాటితో కలిపి 50 వేల ఉద్యోగాలతో రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) బాపట్ల జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు.సోమవారం బాపట్ల జిల్లా రేపల్లె పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం లో 50, 577 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభు త్వం పార్లమెంట్లో గతేడాది ప్రకటించినదనిఆయన తెలి పారు. ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేపట్టిన సమ యంలో రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి గా ఇప్పుడు కేవలం 6 వేలు ఉద్యోగాలు మాత్రమే ఖాళీగా ఉన్నాయని శాసనమండలిలో అసత్య సమాధానాలు చెప్పించడం శోచనీయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారంలో ఉన్నప్పుడు మరోలాగా ఉద్యోగాల ఖాళీల విషయంలో పొంతనలేని సమాధానాలు చెప్పటం ఏంటని ఆయన ప్రశ్నించారు. సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్లో 50 వేలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెబుతుంటే ప్రభుత్వం కలబొల్లి మాటలు చెబుతుందన్నారు. ఆర్థిక రాజకీయ అవసరాల కోసం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచి ముఖ్యమంత్రి నిరుద్యోగులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. ఏటా జనవరి ఒకటన జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నాలుగేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేసుకుంటూ వచ్చారని విమర్శించారు. నిరుద్యోగుల నుంచి వ్యతిరేకత వస్తుందని గ్రహించి డీఎస్సీ విడుదల చేస్తున్నామని ప్రకటించిన మంత్రి బొత్స సత్యనారాయణ అదిగో డీఎస్సీ ఇదిగో డీఎస్సీ అంటూ ఊసరవెల్లి ప్రకటనలు చేయటం సిగ్గుచేటు అన్నారు. మెగా డీఎస్సీ విడుదల కొరకు విద్యార్థి యువజన సంఘాలు దీక్షలు చేస్తుంటే వాటిని పోలీసుల ద్వారా భగ్నం చేయించడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆలస్యం చేయకుండా ఇచ్చిన మాట ప్రకారంగా వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని రమేష్ రాంజీ కోరారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియచేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వం అమలు చేసిన, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురుంచి ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత వాలంటీర్‌ల దేనని మాజీ ఎమెల్యే, దర్శి వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. దర్శి మండల వాలంటీర్‌లతో సమావేశం ను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు శివ ప్రసాద్ రెడ్డి సోమవారం పి.జి.ఎన్ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న చెప్పాడు అంటే చేస్తాడని అన్నారు. ఈ మూడు నెలలు పాటు సంక్షేమ పథకాలను ప్రజలుకు తెలియ చేస్తూ జగనన్న సియం చేసేందుకు వాలంటీర్‌లు కృషి చేయాలని కోరారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ జగనన్న గ్రామ స్వరాజ్యం సాధించాలనే ఉద్దేశ్యంతో వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసారని అన్నారు. ఎక్కడ అవినీతికి తావు లేకుండా డైరెక్టుగా లబ్ధిదారులకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కన్నా పై దాడి పిరికిపంద చర్య వేల్పూరి శ్రీనివాస్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మీద వైసీపీ రౌడీల దాడి పిరి కిపందల చర్య అని కాపు ఉద్యమ నేత.వేల్పూరి శ్రీనివాస్ రావుఅన్నారు. మంగళవారం భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలంలోని తొండపి లో రాష్ట్రమాజీమంత్రి,టిడిపి నేత కన్నా లక్ష్మీనారాయణ మీద జైలు పార్టీ గూండాలు ఆదివారం చేసిన రాళ్ల దాడిని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూ రి శ్రీనివాసరావు ఖండించారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం లో ఎవ్వరికీ రక్షణ లేకుండ పోయిందని,దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వేల్పూరి డిమాండ్ చేశారు.పల్నాడు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే ఎన్నికల్లో ప్రజలు రక్షణ కోసం జైలు పార్టీ ని బంగాళాఖాతంలో నిమజ్జనం చేయాలని ప్రజలకు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## మాట తప్పని వ్యక్తి జగనన్న

- ప్రజాసేవకే బూచేపల్లి కుటుంబం అంకితం
- మహిళలకు 50శాతం రిజర్వేషన్‌లు కల్పించింది వైకాపానే



దర్శి, మేజర్‌న్యూస్: మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి జగనన్న అని 2019లో డ్వాక్రా మహిళకి ఇచ్చిన హామీని నెరవేర్చరని మాజీ ఎమెల్యే, దర్శి వైకాపా ఇంచార్జి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. దర్శిలోని పీజి ఎన్ కాంప్లెక్స్‌లో డ్వాక్రా మహిళలు ఆసరా కార్యక్రమం జరిగింది. అందులో శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2019లో జగనన్న ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలు రుణాన్ని నాలుగు విడతలుగా డబ్బులు వారి అకౌంట్‌లో వేసి ఋణ మాఫీ చేశారని అన్నారు. కాపుల అభివృద్ధికి కాపు నేస్తం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబం ప్రజా సేవకే అంకితమన్నారు. మహిళలుకు 50శాతం రిజర్వేషన్‌లు కల్పించింది వైకాపా ప్రభుత్వమేనని అన్నారు. దర్శి మండలంలోని డ్వాక్రా మహిళలకు రూ.10,98,6300లు నగదు చెక్కును అందచేశారు. అనంతరం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోళ్లపాటి సుధారాణి, యంపిడిఓ హనుమంతరావు, ఎ.సి.వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం జెండా.. పేదలకు అండ

**- పలు గ్రామాల్లో 'మన గ్రామం-మన సత్యన్న' కార్యక్రమం**

కొండపి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జెండా పేదలకు అండా అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యానియోజకవర్గ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ అన్నారు. ఆయన సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో 'మన



గ్రామం-మన సత్య అన్న' కార్యక్రమంలో భాగంగా, ముప్పారాజుపాలెం, అనకర్లపూడి, నెన్నూరుపాడు గురపడియ్య, పెట్లూరు, చిన్నకండ్లగుంట పంచాయతీలలో కార్యకర్తలు, పార్టీ నాయకులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో పార్టీ బలోపేతం చేయాలని సూచించారు. అధికార పార్టీ ఆగడాలను ఎండగట్టారు. వైసిపి అధికారంలోకి





వచ్చాక, ఆ పార్టీ నాయకులు చేయని అక్రమ వ్యాపారాలు లేవని విమర్శించారు. వైకాపా అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సూన్యంగా మారింది అన్నారు. తారు రోడ్లు అధ్వన్నంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా పంచాయతీ దగ్గర నుంచి చుస్తే పెద్ద నగరాల వరకు పరిస్థితి దారుణం మారింది అన్నారు. ఈ పరిస్థితులకు స్వస్తి పలకాలంటే.. రాబోయే ఎన్నికలో తెదేపా ని అఖండ మెజారిటీ గెలిపించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక కార్యకర్త భుజలపై ఉందని సత్య గుర్తు చేసారు. అధికార పార్టీ ఆగడాలు, గ్రామాల్లో ని అధ్వన్న పరిస్థితులు ప్రజలకు అర్థం అయేలా వివరించాలన్నారు. అదేవిధంగా ఇన్‌చార్జిల మార్పుపై వున్నా శ్రద్ధలో పదోవంతు ప్రజా పాలనపై జగనరెడ్డి ప్రభుత్వం పెట్టడం లేదని విమర్శించారు. నూతన ఇన్‌చార్జిపై ఎమ్మెల్యే స్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఆడక స్వాములు మాజీ ఎయంసి చైర్మన్ గొరెపాటి రామయ్య, మండలపార్టీ అధ్యక్షులు యలమందనాయుడు, నారాయణ స్వామి, కేవీబీ వసంతరావు, కృష్ణరెడ్డి, నర్సారెడ్డి, అయ్యా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి శూన్యం...**

వైకాపా రాష్ట్రంలో అధికారం చేపట్టాక అభివృద్ధి శూన్యంగా మారింది. గ్రామాల్లో వీధి దీపాలు దగ్గర నుంచి రహదార్లు, పారిశుధ్య నిర్వహణ, వంటివి ప్రజల పాలిట శాపాలుగా మారాయి. అధ్వానంగా రోడ్లు తెదేపా ప్రభుత్వంలో వేయించిన రోడ్లు గత నాలుగున్నర ఏళ్లగా మరమ్మత్తులు చేయించక ప్రయాణికులు, వాహనదారులు నిత్య నరకం చూస్తున్నారు. అటువంటి స్థితి లో అధికార పార్టీ పాలన సాగుతుంది. పల్లె రహదారుల వంక వైకాపా ప్రభుత్వం కన్నెత్తి చూడక పోవడం దారుణం.

# సీతారాంపురంలో టిడిపిలోకి చేరిన యువకులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన 30 మంది యువకులు నూనె నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు అనుకొమ్ము తిరుపతిరెడ్డి సారథ్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా



కనిగిరి మాజీ ఎమ్మెల్యే కనిగిరి ఇంచార్జ్ డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతారాంపురం గ్రామం నుంచి 30 మంది యువకులు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరటం ఎంతో అభినందనీయమని తెలుగుదేశం ప్రభుత్వం యువతకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని అలాగే కనిగిరి నియోజకవర్గంలో యువతను ప్రోత్సహిస్తూ ముందుకు వెళతానని తెలుగుదేశంలో కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసుకోవడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం యూత్, అభిమానులు పాల్గొన్నారు.





# చేయి చేయి కలుపుదాం - చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటా గుండ్ల గ్రామంలో ఇంటింటికి ఉగ్ర అన్న కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షులు శామల పుల్లా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉగ్ర పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కనిగిరిని అన్ని విధాల అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేశానని మళ్లీ నన్ను గెలిపిస్తే మన అందరి సమస్య వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయించి హనుమంతునిపాడు మండలానికి నీరు అందే విధంగా కృషి చేస్తానని అలాగే మన మాజీ ముఖ్యమంత్రి జాతీయ నాయకుడు నారా చంద్రబాబునాయుడు యువతకు ప్రాధాన్యమిచ్చి ఉద్యోగాలు కల్పించే విషయంలో ముందు ఉంటారని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించి, మన చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసే వరకు మనం కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరపతి రెడ్డి, దేవి రెడ్డి రఘునాథ కాశిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్యామల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మురారి నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి, సర్పంచ్ గాయం బ్రహ్మారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, రమేష్ రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, పెంచికల రామకృష్ణ, ఆకుపాటి శ్రీను, గుమ్మ కొండయ్య, కాటేపల్లి చినావులయ్య, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, దేవి రెడ్డి వెంకటేశ్వర్లు, గట్ల కృష్ణారెడ్డి, వేము వెంకయ్య, దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కూటా గుండ్లలో 50 ఎస్సీ కుటుంబాలు వైసిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి కట్టా రాంబాబు వర్గం చేరారు.

# ఎమ్మెల్యే గొట్టిపాటికి సంఘీభావం తెలిపిన 'చిలుకూరి'

అద్దంకి, మేజర్ న్యూస్: స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ కు పట్టణంలోని ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ చిలుకూరి సంధ్య భర్త అనిల్



సంఘీభావం తెలిపారు. అనిల్ తో పాటు వైకాపాకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు సోమవారం చిలకలూరిపేటలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సైకో ప్రభుత్వాన్ని సాగనంపి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

# గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల ప్రారంభం



మార్కాపురంరూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని చింతగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి వారికి గ్రామ స్తులు సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీ కృష్ణ యాదవ్, జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, గ్రామ పార్టీ నాయకులు ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్



ప్రసాద్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరు సంజీవరెడ్డి, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సురవరపు పెద్ద వెంకటరెడ్డి, సీసీకేర్ శ్రీను, పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 31న నారా భువనేశ్వరి నిజం గెలవాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 31వ తేదీన కందుకూరుకు రానున్నట్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంలో తీవ్ర మనోవేదనకు గురై కందుకూరు నియోజకవర్గంలో ఐదుగురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల గుండెలు ఆగిపోయాయని పేర్కొన్నారు. వారి కుటుంబాలను పరామర్శించేందుకు, నారా భువనేశ్వరి ఈనెల 31వ తేదీ సాయంత్రం ఉలవపాడు మండలం ఆత్మకూరు, కరేడు



పంచాయతీలోని టెంకాయచెట్లపాలెం గ్రామాలకు వస్తున్నారని చెప్పారు. రాత్రికి కందుకూరులో బస చేసి, ఒకటో తేదీ ఉదయం గుడ్లూరు మండలంలోని గుడ్లూరు, దారకానిపాడు గ్రామాల్లో పర్యటిస్తారని నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు వైసిపి నేతలు కుట్ర చేస్తున్నారని ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. కందుకూరు మండలంలోని పలుకూరు, కందుకూరు పట్టణంలో చనిపోయిన వ్యక్తుల పేర్లతో ఫారం - 7 లు పెట్టించారని అన్నారు వైకాపా అక్రమాలపై ఇప్పటికే సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డేళ్ళ రవిచంద్ర, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నూతన భవనాలను ప్రారంభించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వైసిపి అధికారం వచ్చిన తర్వాత గ్రామాల్లో సచివాలయం రైతు భరోసా కేంద్రం ఆరోగ్య కేంద్రం గ్రామాల్లో ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు తెలిపారు. సోమవారం మంత్రి కార్యాలయంలో మండల కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్‌తో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కన్వీనర్‌తో మాట్లాడుతూ జరుగుమల్లి మండలంలో ఉన్న నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశం మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టాలని కన్వీనర్లు ఆదేశించినట్టు మండల కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీ లోపు మండలంలో ప్రారంభంలో ఉన్న అన్ని ప్రభుత్వ భవనాలను ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు కన్వీనర్ బత్తిన మధోన్ మనోహర్ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళినట్టు ఆయన తెలిపారు.

# మోటుమాల అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం



## గ్రామ అభివృద్ధికి పెద్ద పీట

## పొలాల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే బాలినేని

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మోటుమాల గ్రామం అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం ఉందని మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి నుండి గ్రామాభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నానని పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మోటుమాల గ్రామంలో పొలాల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బాలినేనితో పాటు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీనివాసులు పాల్గొని అర్హులైన పొలం పట్టాదారులకు పట్టాలు పంపిణీ చేశారు. జరిగిన సభలో జేసీ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పొలం చేసుకుంటున్నా గానీ, దాని హక్కు పత్రాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు కలెక్టర్, జెసి, ఎమ్మార్వోల చొరవతో ఇరుపక్షాలతో మాట్లాడి సమస్యను పరిష్కరించి, ప్రతి ఒక్కరికి పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మోటుమాల గ్రామం అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. గ్రామ అభివృద్ధికి పెద్ద పీట వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బిజేపి బెదిరింపులను టిడిపి ఎదుర్కోవాలి

## ప్రత్యేక హోదాపై విప్పినందుకే గల్లాపై ఈడీ దాడులు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: బిజేపి బెదిరింపులను తెలుగుదేశం పార్టీ గట్టిగా ఎదుర్కోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు కోరారు. సోమవారం ఒంగోలులో జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రత్యేక హెరిదా కోసం ఎంపీ గల్లా జయదేవ్ గళం విప్పినందుకే ఆయనపై బిజేపి కక్షపూరితధోరణితో ఈడీ దాడులను ప్రయోగించిందన్నారు. బిజేపి నిరంకుశ కక్షసాధింపు చర్యలను ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ ముందుకు రావాలని ఆయన కోరారు. బిజేపి వత్తిడితోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో గల్లా జయదేవ్ కుటుంబానికి చెందిన పరిశ్రమలను బయటకు నెట్టిందని దీంతో స్పష్టమవుతోందన్నారు. బిజేపి వత్తిడి సూచనలు సలహాలతోనే రాష్ట్రంలో జగన్ పాలన సాగిస్తున్నారని సిపిఎం మొదటనుంచి చెబుతోందన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశంతో పాటు ఇతర పార్టీలు ఈ వాస్తవాన్ని గుర్తించాలని కోరారు. ఓపిఎస్‌ను పునరుద్దరించాలని కోరుతూ రాజమండ్రిలో యూటిఎఫ్ నిర్వహించిన ఉపాధ్యాయ సదస్సుకు వైసిపి, తెలుగుదేశం గైహాజరు కావడాన్ని ఆయన తప్పుపట్టారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు తమ మొఖం చూపించడానికి ఈరెండు పార్టీలు భయపడుతున్నట్లు స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. సిపిఎం ఇతర వామపక్షపార్టీలతోపాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం కాంగ్రెసు అధ్యక్షురాలు షర్మిల గట్టిగా గళం విప్పడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా పరిశ్రమలు రాకుండా చేస్తున్నపాపం బిజేపిదేనన్నారు. అందుకే ఎన్నికల్లో బిజేపిని, దానికి మద్దతుగా ఉన్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. వెలుగొండపై రైతులను మభ్యపెడుతోన్న వైసిపి వెలుగొండ ప్రాజెక్టుపై రైతులను వైసిపి మభ్యపెడుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను, ప్రజలను మభ్యపెట్టేందుకు ఈ ప్రచారాలు సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో అవసరమైన నిధులుకేటాయించి అన్ని పనులు పూర్తిచేశాకే నీళ్లివ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గన్నారు.

# జిల్లా పోలీస్ 'స్పందన'కు 112 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :జిల్లా పోలీసు స్పందనకు 112 ఫిర్యాదులు అందాయి. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మలిక గర్గ్ నిర్వహించిన స్పందనకు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేశారు. స్వయంగా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీవారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొని భాధితులకు న్యాయం అందించాలని, స్పందన ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్‌రావు, ఒంగోలు డివిస్పీ నారాయణ స్వామి రెడ్డి, ఒంగోలు దిశ డివిస్పీ శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాసరావు, ఐసీసీఆర్ సిఐ దుర్గా ప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బి.వి. శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## టెట్ వద్దు డిఎస్సీ కావాలి

### పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి సిసింద్రి బాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత నాలుగు సంవత్సరాలుగా డిఈడి, బిఈడి చదివిన నిరుద్యోగులు డిఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి సిసింద్రి బాబు అన్నారు. సోమవారం పత్రికా ప్రకటన ద్వారా పలు విషయాలు మాట్లాడారు. వేలకు వేలు ఖర్చుపెట్టి కోచింగ్‌లు కూడా తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ఎలిమెంటరీ పాఠశాలలను హైస్కూల్లో విలీనం చేస్తూ మూసి వేయడం జరిగింది. ఈ విధానంతో అరకొరగా ఉన్న ఎలిమెంటరీ పాఠశాలలో ఏకోపాధ్య పాఠశాలలుగా మారాయి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుండి డీఎస్సీ ప్రకటిస్తామని చెబుతూ గత సంవత్సరం 2022 టెట్ నిర్వహించి తర్వాత డీఎస్సీ గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు ఎన్నికల సందర్భంగా డీఎస్సీ నిర్వహిస్తామని చెబుతూ మొదట టెట్ నిర్వహిస్తామని తర్వాత డీఎస్సీ ప్రకటిస్తామని నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో మూసివేసిన ఎలిమెంటరీ పాఠశాలలను పున:ప్రారంభించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల టీచర్ పోస్టులను వెంటనే డిఎస్సీ ప్రకటించి, భర్తీ చేయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది.

# ఎంఆర్‌పిఎస్ ఒంగోలు నగర కమిటీ ఎన్నిక

## నగర అధ్యక్షునిగా గద్దల విల్సన్ మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్: మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామ, మండల, నియోజకవర్గాల కమిటీల నిర్మాణంలో భాగంగా ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి తిరివిది బాబు మాదిగ ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ భవనం నందు ఒంగోలు నగర కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్ మాదిగ పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం మాదిగ, ఉప, కులాలకు మా ప్రభుత్వ ఏర్పాటైన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని చెప్పిన మాట ఫిబ్రవరిలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేస్తూ మాదిగజాతి లక్ష్యం ఎస్సీ వర్గీకరణ అతి త్వరలోనే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకొని తీరుతామని అందులో భాగంగానే కమిటీల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఒంగోలు నగర కమిటీని ఎన్నుకున్నారు.

**నూతన నగర కమిటీ వీరే.....**

అధ్యక్షునిగా గద్దల విల్సన్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుట్టి వెంకటరావు మాదిగ, ఉపాధ్యక్షులుగా చాట్ల బ్రహ్మయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గంగవరపు అంకయ్య మాదిగ, అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ, ట్రెజరర్‌గా గంగవరపు సామేలు మాదిగ, సభ్యులుగా జి. సాల్మన్ మాదిగ, పి. కుమారి, పి. సుప్రజా, టీ. జయరాజ్, ఎం. ప్రకాష్, బి. సురేష్, టి. వెంకటేష్, ఎం. జగదీష్, పి. బాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంలకు వ్యతిరేకంగా న్యూఢిల్లీలో 31న ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ప్రకాశం భవనం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈవీఎంలకు వ్యతిరేకంగా న్యూఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆఫీస్ ఎదుట భారీ ధర్నా ప్రదర్శన కు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆంధ్ర ప్రదేశ్ భారత ముక్తి మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తుంటే మనదేశంలో మాత్రం ఈవీఎంల ద్వారా ప్రజల ఓట్లను దొంగలించి ఎన్నికల సంఘం పాలక పక్షాలకు రాజకీయ పార్టీలకు తొత్తుగా మారిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ దేశంలోని ఎస్సీ ఎస్టీ ఓబీసీ ముస్లిం మైనార్టీల ఓట్లను పాలక పక్షాలు రాజకీయ పార్టీలు కలిసి వారి అనుకున్న అభ్యర్థికి ఓట్లు పడే విధంగా చేస్తూ ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని విమర్శించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ఐకెపి మిత్రులు చేస్తున్నా ధర్నాకు ఏపీ భారత్ ముక్తి మోర్చా అధ్యక్షులు మద్దతు తెలుపుతూ జనవరి 31వ తేదీ తేదీన జరుగు ధర్నాకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, విజయేంద్ర శ్రీను, అక్షర శకం ఎడిటర్ జజ్జర ఏడుకొండలు, రవీంద్ర, సురేష్, రవిచంద్ర ఇంకా జై భీమ్ భారత్ పార్టీ కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్ కె.వి కృష్ణారావు, వడ్డే ముక్కలు సురేష్, బామ్ సేఫ్ బిఎంఎం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి జగనన్నను గెలిపించుకుందాం: దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని హనుమంతుని పాడులో నూతనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పదవి చేపట్టి మండల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ పార్టీని విజయ పదంలో నడిపించి తిరిగి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిద్దామని అన్నారు. హనుమంతునిపాడు మండలం నుంచి తనను జడ్పీటీసీగా అందరూ సహకరించి గెలిపించారని తిరిగి తనకు వైసిపి అధిష్టానం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదాలతో ఒంగోలు టైగర్ బాలినేని శ్రీనివాసులు రెడ్డి సహాయ సహకారాలతో తన్ను వైసిపి ఇన్చార్జిగా ప్రకటించడం జరిగిందని ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, హనుమంతుని పాడు యూత్ అధ్యక్షులు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గురు ప్రసాద్, సర్పంచుల సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, హెచ్ఎం పాడు సర్పంచ్ రాజారావు, జేసిఎస్ కన్వీ నర్ మద్ది తిరుపతయ్య, రైతు విభాగం అధ్యక్షులు సాంబశివారెడ్డి, మహ్మ దాపురం సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపీపీ రుద్రపాడు, శోభ, నందనవనం ఎంపీటీసీ నారాయణస్వామి, వైసిపి నాయకులు కటికల వెంకటరత్నం, మాదిరెడ్డి కొండారెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, పులి శీను, పిల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో జార్జి కళాశాల విద్యార్థుల ప్రతిభ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్మెంట్ సెల్‌లో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో జార్జి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ తెలియజేశారు. బెంగళూర్‌కు చెందిన కాడ్ నెక్ట్ సంస్థ నిర్వహించిన డ్రైవ్ లో 16 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు సెలక్ట్ అయినట్టు ప్లేస్‌మెంట్ అధికారి ప్రొఫెసర్ డి.కుమార్ తెలియచేశారు. సంస్థ మేనేజర్ రిషి, గజేంద్రలు వివిధ దశలలో విద్యార్థులను పరీక్షించి చివరిగా 16 మందిని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక ఐన వారికి 4.2 లక్షల వేతనం లభిస్తుంది. కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ ప్రాంగణ ఎంపికలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## తగ్గించిన అడిషనల్ క్వాంటమును పునరుద్ధరించాలి: ఎస్ జి పి ఏ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ బాపట్ల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. డిమాండ్లు : తగ్గించిన అడిషనల్ క్వాంటం పునరుద్ధరించాలి, డి.ఎ.బకాయిలను విడుదల చేయాలి, పి. ఆర్.సి. బకాయిలను విడుదల చేయాలి, హెల్త్ కార్డులపై క్యాష్ లెస్ ట్రీట్మెంట్ జరుగునట్లు చర్యలు తీసుకోవాలి, మెడికల్ రీయంబర్స్మెంట్ పరిధి2 నుండి5 లక్షలకు పెంచాలి, జిల్లా శాఖ అధ్యక్షులు చెరుకూరి సుబ్బారావు మాట్లాడుతూ వృద్ధుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం ఉదాసీనత ప్రకటిస్తుందని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం సి హెచ్ రాజరత్నం మాట్లాడుతూ 10వ పి ఆర్ సి కమిషనర్ 70 సంవత్సరాలు నిండిన వారికి 15% అడిషనల్ క్వాంటం సిఫార్సు చేస్తే గత ప్రభుత్వం 10% మంజూరు చేసిందని, ఈ ప్రభుత్వం ఏడు శాతానికి తగ్గించిందని ఇది సరైన చర్య కాదని వెంటనే అడిషనల్ కొంటోం రేట్లను పునరుద్ధరించాలని కోరారు. జిల్లా శాఖ ఉపాధ్యక్షులు షేక్ జిలాని ప్రసంగిస్తూ ప్రభుత్వం క్యాష్ లెస్ సదుపాయం కల్పిస్తూ టి హెచ్ ఎస్ కార్డులు మంజూరు చేసినప్పటికీ ఆచరణలో నెట్వర్క్ ఆసుపత్రులు, ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్యం చేయడం లేదని అందువల్ల అన్ని వ్యాధులకు అన్నా నెట్వర్క్ ఆస్పత్రుల్లో వైద్యం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో బాపట్ల జిల్లా శాఖ కార్యదర్శిఏవి.భవాని శంకర్, ట్రెజరర్ జి ఎస్ ఆర్ కె ప్రసాద్, సంయుక్త కార్యదర్శి జి. సూర్యనారాయణ, కర్లపాలెం కార్యదర్శి రమేష్, వల్లయ్య, చెరుకుపల్లి కార్యదర్శి శ్రీరామమూర్తి, అధ్యక్షులు ఆంజనేయులు, నాగమల్లేశ్వరరావు, పివి పాలెం అధ్యక్షులు ఎం.గూడేరా తదితరులు పాల్గొన్నారు.ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

## అన్న రావాలి.. అన్ననే కావాలి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో సోమవారం బేస్తవారిపేట మండల వైయస్ఆర్సీపీ నాయకులు అన్నా కావాలి అన్నానే రావాలి అనే కార్యక్రమంలో భాగంగా మఱ్ఱి చెట్టు మెయిన్ రోడ్డు నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ అన్నా రాంబాబు గిద్దలూరు నియోజకవర్గం కంభం మండలం సైదాపురం గ్రామానికి చెందిన వ్యక్తి అయినందున గిద్దలూరు నియోజకవర్గ స్థానిక వ్యక్తిగా గుర్తించి రాంబాబు వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని ఆయన గిద్దలూరు నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూ నిరంతరం ప్రజలలోనే ఉంటూ ప్రజల గుండెల్లో నిలిచారు. కనుక రాంబాబుకి టికెట్ కేటాయించాలని వేరొకరిని టికెట్టు కేటాయించిన మేము ముక్కుమ్మడిగా సహకరించమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిజమైన ప్రజా సేవకుడికే టికెట్ చేయించాలని వైఎస్ఆర్సిపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, జడ్పిటిసి బండ్లమూడి వెంకటరాజయ్య, గిద్దలూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్, ఈశ్వర్ రెడ్డి, దూదేకుల మౌలాలి, శ్రీహరి, సీనియర్ బుద్దుల ప్రేమానందం, వైస్ ఎంపిపి దూదేకుల కాజామియా, వైఎస్ఆర్సిపి నాయకులు, పంచాయతీ వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమి హక్కుల చట్టం38పై ప్రజలకు అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2022లో ప్రవేశపెట్టిన భూమి హక్కుల చట్టం 38 సెక్షన్ పై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరిచే భాగంగా ఒంగోలు జిల్లా కోర్టు బారు అసోసియేషన్ ఆధ్వర్యంలోని న్యాయవాదులు సోమవారం కొండేపి నియోజకవర్గంలోని కొండపి, టంగుటూరు మండల కేంద్రాలలో ప్రజలను చైతన్య పరిచారు. ట్రంకు రోడ్డు లోనే అంబేద్కర్ విగ్రహం వద్ద న్యాయవాదులు ప్లే కార్డులు పెట్టుకుని భూమి హక్కుల చట్టం 38 పై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఈ చట్టం వలన తమ భూములలో ఎవరికైనా అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లి న్యాయం పొందుకొనుటకు చట్టము అంగీకరించదని తెలిపారు. దీనివలన నిజమైన భూమి లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. సెక్షన్ 38 చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని చైతన్యవంతులై రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి సెక్షన్ 38 చట్టాన్ని ప్రభుత్వ రద్దు చేసే వరకు ప్రభుత్వంపై పోరాడాలని న్యాయవాదులు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దువ్వూరి నాగేశ్వరరావు పలువురు న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు కళాశాల విద్యార్థులు సేంద్రీయ ఎరువులు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా స్వయంగా తయారుచేసిన ట్రైకోడర్మాట్ అను సేంద్రీయ ఎరువులను సోమవారం కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి అధ్వర్యంలో మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఇఓ రమణారెడ్డి, చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి పంటల్లో తెగుళ్ల నివారణకు అదేవిధంగా అధిక దిగుబడి సాధించడానికి కృషిచేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ట్రైకోడర్మాట్ ఎరువుల ప్యాకెట్లను అందజేసి దేవస్థానం ఆవరణలో మొక్కలకు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ వ్యవసాయ విద్య అనుభవంలో భాగంగా తక్కువ ఖర్చుతో సేంద్రీయ ఎరువులను తయారుచేసి విక్రయిస్తున్నట్లు తెలిపి దేవస్థానం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి, చైర్మన్ ఆదినారాయణ, ఇఓ రమణారెడ్డి, సచివాలయ వ్యవసాయ సహాయకులు హరీష్, స్థానికులు వెంకటరావు, దేవస్థానం సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డికి ఘన సన్మానం

మార్కాపురం, మేజర్‌న్యూస్, స్థానిక జిల్లా పరిషత్ బాలు ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా 27 బ్లాక్ కౌన్సిలర్ కసెట్టి నగేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంకు 50 వేల రూపాయల నగదును పాఠశాల అభివృద్ధి నిమిత్తం అందజేస్తారని వాగ్దానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా వాణి విభాగ అధ్యక్షులు తడికమల బాల సుబ్బారావు, కాంట్రాక్టర్ దాసరి వెంకటేశ్వర్లు, 31 బ్లాక్ నాయకులు మహమ్మద్, 16 బ్లాక్ కౌన్సిలర్ హర్షిత బాబి తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ముల్లపాడు రహదారిలోని ఆదర్శ బీడీ కళాశాల యందు ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య హాజరై విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానోత్సవం అందజేసి తదుపరి ప్రసంగిస్తూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారులను క్రీడల్లో ప్రోత్సహించి క్రీడా ఆణిముత్యాలను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యం గెలుపోటములు సహజమని కానీ కొత్త క్రీడాకారులతో స్నేహ సంబంధాలు మెరుగుపరు చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బేస్తవారిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాల పర్యవేక్షకులు గ్రౌండ్ ఇన్చార్జిలు గుర్రం శోభన్ బాబు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు మండలం రానున్న నారా భువనేశ్వరి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకురాలు నారా భు వనేశ్వరి మం గళవారం భట్టిప్రోలు మండలం నుండి చెరుకుపల్లి మండలం వెళ్ళను న్నారని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు కుక్కల వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం గం 9 లకు గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి రోడ్డు మార్గాన కరకట్ట మీదుగా ఉదయం గం 10 లకు కొల్లూరు మండలం, చిలుమూరు గ్రామం లో వేంచేసి యున్న శ్రీ ఉభయ రామలింగేశ్వర స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు.తదనంతరం రోడ్డు మార్గాన కొల్లూరు మీదుగా భట్టిప్రోలు మండలం లోని వెల్లటూరు, భట్టిప్రోలు, అద్దేపల్లి, ఐలవరం గ్రామాలలో నుండి పయ నుంచి చెరుకుపల్లి మండలం చేరుకుంటారన్నారు.ఆమె రాక సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఆమెకు ఘనస్వాగతం పలకాలని వెంకటేశ్వర రావు కోరారు.

# కోవిడ్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక ఒంగోలు నగరపాలక సంస్థ నందు కోవిడ్ పారిశుద్ధ్య కార్మికులకు కొంతమంది కార్మికులకు ఆరు మాసాల నుండి వేతనాలు లేవు, కొంతమంది కార్మికులకు మూడు మాసాల నుండి వేతనాలు లేక జీవన ఉపాధితో ఇబ్బందులకు గురవు తున్నారని. స్థానిక ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాతకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ నెలల తరబడి వేతనాలు, బకాయిలు ఉండటం వల్ల కార్మికులు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే జోక్యం చేసుకొని పెండింగ్లో ఉన్న రెండు నెలలు, ఆరు నెలలు మాసాల వేతనాలు విడుదల చేయాలని ఉన్నారు. అలాగే కోవిడ్ కార్మికులు గత ఐదు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాలు రెండు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న వాళ్ళు ఉన్నారు. వీళ్ళందర్నీ ఆప్కాస్‌లో తీసుకోవాలని, వారికి కూడా జీవో నెంబర్ ఏడు ప్రకారం వేతనం 15000 ఇవ్వాలని మరియు సెలవులు వర్తింప చేయాలని, సి.ఎల్ సెలవులు ఇవ్వాలని, అతి తక్కువ వేతనాలు 10,500 రూపాయలతో ఒంగోలు నగరంలో జీవించటం అంటే దుర్గంగా ఉంటుందని అన్నారు. అలాగే కార్మికుల పి.ఎఫ్, ఈఎస్ఐ రికార్డును సరిచేయాలని, కోవిడ్ కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని కోరారు. ఒంగోలు నగరంలో డివిజన్ పనులకు రాకుండా కార్మికులకి మాస్టర్ వేసి, వాళ్ళ దగ్గర డబ్బులు వసూలు చేసే పద్ధతిలో ఇన్స్పెక్టర్, ఈ అవినీతిని అరికట్టాలని, అట్లాగే మేస్త్రులు సంఖ్య తగ్గించాలని, లేనిపక్షంలో మహిళకు కూడా మేస్త్రి ఇవ్వాలని, కాంట్రాక్ట్, అధికారులు ఇళ్లల్లో పని చేస్తున్న కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలని, ఒంగోలు నగరంలో పారిశుధ్యం కార్మికులందరినీ విధుల్లోకి వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.విజయ, కే.పద్మ, భారతి, అంజమ్మ, కమల, ఆర్.వాసు, మరియమ్మ, థామస్, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో వెలిగొండ ప్రాజెక్టు పాదయాత్ర ప్రారంభం

**- పాదయాత్ర ప్రారంభోత్సవంలో జనసేన, టిడిపి ముఖ్య నేతలు**

మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ చేపట్టినటువంటి వెలుగొండ ప్రాజెక్టు పాదయాత్ర ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఇమ్మడి కాశీనాథ్ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్ర సందర్భంగా జనసేన మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులైన ఆమంచి స్వాములు, గరికపాటి వెంకట్, రాయపాటి అరుణ, బొట్టుకు రమేష్, పొకనూటి గౌతం రాజు, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, వక్కలగడ్డ మల్లికార్జునరావులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి



చేస్తానని చెప్పి నేటికీ పూర్తి చేయడమే కాకుండా, ప్రజలను మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రెండు టన్నలు పూర్తి చేశామని త్వరలోనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పటం ప్రజలను మబ్బు పెట్టడమే తప్ప చేసేంది ఏం లేదని తెలిపారు. అనంతరం పాదయాత్ర బోడపాడు, పెద్దయాచవరం గ్రామంలో కొనసాగింది. పెద్ద యాచవరం గ్రామంలో స్థానిక సెంటర్లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ఇమ్మడి కాశీనాథ్ పూలమాలవేసి నివాళు లర్పించారు. వెలుగొండ ప్రాజెక్ట్ ముప్పు ప్రాంత బాధితులకు నేటికీ నష్టపరిహారం అందించకుండా ఎలా ప్రాజెక్టును ఎలా ప్రారంభిస్తారు కేవలం ఓట్ల కోసమే ప్రజలను మభ్యపెట్టేందుకు నాటకాలు పన్నారని, మీ నాటకాలకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం ప్రాంతాన్ని జిల్లా చేయటానికి అనుకూలంగా ఉన్నప్పటికీ జిల్లా చేయలేదని, వైకాపాకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు వచ్చినాయని, త్వరలోనే తెలుగుదేశం జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం జరుగుతుందని వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడమే కాకుండా మార్కాపురం జిల్లా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పేస్‌లో రోడ్‌మ్యాప్ ఫర్ డిజిటల్ స్కిల్లింగ్‌పై అవగాహన సదస్సు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకు రోడ్‌మ్యాప్ ఫర్ డిజిటల్ స్కిల్లింగ్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి రీజనల్ లీడ్ అకాడమియా అండ్ గవర్నమెంట్ రిలేషన్స్ రీసోర్స్‌పర్సన్ బి.ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వ్యాపారంలో సాంకేతిక నైపుణ్యాలను ఎలా సంపాదించుకోవాలి గవర్నమెంట్ స్కీమ్స్ అండ్ ఫండింగ్ ఆపర్చునిస్ ఎలా ఉంటాయి. వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, డిజిటల్ స్కిల్స్ సంపాదించుకోవడంలో సాధించవల్సిన నైపుణ్యాలను కూలంకుషంగా వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, ఏఓ యం.రమణ బాబు, డా.ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థులకు గుండెపోటుపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్: నర్సింగ్ విద్య అభ్యసిస్తున్న అందరికీ బేసిక్ కార్డియోపల్మనరీ లైఫ్ సపోర్ట్ కోర్సును ఖచ్చితంగా పూర్తి చెయ్యాలనే నిబంధనను ప్రభుత్వం విధించింది అని, ఈ మేరకు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ నర్సింగ్ కాలేజీలో 6 గంటల ట్రైనింగ్‌ను ఇచ్చేలా రూప కల్పన చేసినట్టు జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. భగవాన్ నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఏ.కొండలరావు తెలిపారు. జిజిహెచ్‌లో నర్సింగ్ విద్యార్థులకి



ఏర్పాటు చేసిన బిఎల్ఎస్ ట్రైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. అన్నిషియా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ కోర్సును విద్యార్థులకి బోధిస్తున్నారు. థియరీ ప్రాక్టికల్ రెండు నేర్చుకునే అవకాశం దక్కడం. మంచి అవకాశం అని వీరు అన్నారు. ప్రమాదాల సమయంలో, అత్యవసర సమయాల్లో బేసిక్ లైఫ్ సపోర్ట్ ఎంతో మంది ప్రాణాలను నిలుపుతింది అని సూపరింటెండెంట్ ప్రిన్సిపాల్ విద్యార్థులకి హిత బోధ చేశారు. గుండెపోటు, శ్వాస సంబంధ సమస్యలు, తదితర సమయాల్లో ఈ పరిజ్ఞానం ఎంతో ఉపయోగ పడుతుంది అని అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ ఫెడరేషన్ చైర్మన్ చక్రరావు, నర్సింగ్ రిజిస్ట్రార్ సుశీల ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో ఈ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేశారని, నర్సింగ్ విద్యార్థులు బయటకి వెళ్ళినప్పుడు వారి సేవలు అత్యవసర సమయాల్లో అంటే ఆసుపత్రికి వెళ్లే ముందు వారికి సహాయ పడేలా ఈ ప్రోగ్రామ్ వుందని అనస్థీషియా హెచ్ఓడి డా.రాజ సుందరం తెలిపారు. ఈ సర్టిఫికెట్ వుంటేనే నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిస్టర్ అయ్యేలా ఆదేశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డా.చలపతి, డా.త్రినాథ్, డా.ప్రియాంక, డా.ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకానికి మెనూ చార్జీలను పెంచాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మధ్యాహ్న భోజన పథకం మెనూ చార్జీలు పెంచాలని వర్కర్లకి హెల్పర్లకి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గిద్దలూరు ఎంఈఓ కార్యాలయం దగ్గర మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం గిద్దలూరు ఎంఈఓకి డిమాండ్‌తో కూడుకున్న వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా



మధ్యాహ్న భోజనం పథకం కార్మిక సంఘం నాయకులు ఎన్.లక్ష్మీదేవి, ఏ.కుమారి, టి.నర్సమ్మ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్ర సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వర్కర్లకి హెల్పర్లకి కనీస వేతనం రూ.10వేలు ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని అమలు చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని ప్రతి పిల్లవాడికి 20 రూపాయలు మిని చార్జీలను ఇవ్వాలని ప్రతి కార్మికురాలికి ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని 12 నెలలకు గౌరవేతనం చెల్లించాలని ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని 60 సంవత్సరాలు నిండిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకులు ఆదిలక్ష్మమ్మ, సునీత రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి నియోజకవర్గ తెదేపా పరిశీలకునికి ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పఠాన్ షమీమ్ ఖాన్ ను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కలిసి పరామర్శించారు. ఇటీవల వినుకొండలో వైకాపా అల్లరిమూక చేసిన దాడిలో



గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం వినుకొండలోని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.

# పంచ వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం పంచ వృత్తి దారుల (కమ్మరం, వడ్రంగం, కంచరి, శిల్పి, స్వర్ణ కారు) సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, పంచ వృత్తి దారుల సంఘము వారు తమ సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం



సమర్పించారు. పట్టణ పంచ వృత్తి దారుల సంఘం కార్యదర్శి మంకెన యోహాను ఈ సందర్భంగా మాట్లాడుతూ మారిన పరిస్థితులకు అనుగుణంగా వృత్తులలో కొనసాగుతున్న వృత్తి దారుల కు 50సం.రాలు దాటిన అర్హులైన వృత్తి దారులకు పెన్షన్ నెలకు రూ.7వేలు ఇవ్వాలని. భవిష్యత్తు సమాజ రక్షణ కోసం వృత్తులు వృత్తి దారుల సంక్షేమానికి నిపుణులతో కూడిన అధ్యయన కమిటీ వేయాలి, రేపటి సమాజము బాగు కోసం సహజమైన ఆహార ఉత్పత్తిని కాపాడు కొనేందుకు, రేపటి సమాజాన్ని నేడే దోచుకునేందుకు తెగ బడుతున్న విధానాలను నిలువరించటానికి నిపుణులతో కూడిన కమిటీ వేయాలి. వృత్తులలో అవయవాలు కోల్పోయిన వృత్తి దారుల కు ప్రమాదం స్థాయిని బట్టి వయస్సుతో సంబంధం లేకుండా అర్హులైన వృత్తిదారులకు నెలకు రూ.7వేలు పెన్షన్ ఇవ్వాలి, వృత్తిదారులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శన చేసేందుకు జిల్లాస్థాయిలో అమ్మకపు అంగళ్ళ సముదాయమును ఏర్పాటు చేయాలి అని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చింతా నరసింహారావు, ప్రతాప్ రెడ్డి, గుత్తి శ్రీనివాస బాబు, పసుపులేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 'మద్దాళి' కి మయూరి ఆర్ట్స్ పురస్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావుకు మయూరి ఆర్ట్స్ నిర్వహించిన సంక్రాంతి కళా సకుటుంబ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా సినీ నటులు లోహిత్ కుమార్, ప్రముఖ సినీ దర్శకులు బాలాజీ డి నాయక్, సినీ నటి (రాజన్న మూవీ ఫేమ్) అన్నే, సీనియర్ బ్యాంక్ మేనేజరు కె.వి.రమణ, చేతుల మీదగా మద్దాళి మాధవరావు సంక్రాంతి కళా సకుటుంబ పురస్కారంతో పాటు మెమెంటో, ప్రశంసా పత్రంతో పాటు ఘనంగా సన్మానించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సామాజిక సేవా రంగంలో మద్దాళి మాధవరావు చేసిన సేవలను గుర్తించి పురస్కారము అందుకోవటం జరిగిందన్నారు. సామాజిక సేవా రంగంతో పాటు కళా రంగంలో కూడా చేసిన సేవలు ఎందరో కళాకారులకు సేవకులకు ఆదర్శనీయమన్నారు. పురస్కారాలు లభించటం శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు, తన తల్లితండ్రులు ఆశీర్వాదంతో అవార్డులు సాదించటం జరిగిందన్నారు. మరియు సమాజ సేవలో నాకు వెన్నంటి ప్రోత్సాహం ఇస్తున్న అందరికి మద్దాళి మాధవరావు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఇప్పటికే 2500 సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు, 5 గౌరవ డాక్టరేట్లు, 550 రాష్ట్ర,జాతీయ పురస్కారాలతో పాటు 25 రజిత పతకాలు అందుకోవటం జరిగింద ని, పురస్కారాలు మరింత బాధ్యతను పెంచాయన్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు, కళాసంస్థలు, సాహిత్య సంస్థలు, పట్టణ ప్రముఖులు, శ్రేయోభిలాషులు 'మద్దాళి' కి అభినందనలు తెలియజేశారు.



## ఉత్తమ యంపిడిఓను సన్మానించిన అధికారులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి చేవూరిరామచంద్రరావు ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఉత్తమ యంపిడిఓ అవార్డు అందుకున్నందుకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు



సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యంపిడిఓ రామచంద్రరావు విధులపట్ల అంకితభావంతో పనిచేస్తూ మండలస్థాయి అధికారులకు సచివాలయంల సిబ్బందికి సూచనలిస్తూ భాద్యతగా కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నందుకు జిల్లాధికారులు గుర్తించి జిల్లా ఉత్తమ యంపిడిఓ అవార్డు అందజేశారని ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ విధులపట్ల అంకితభావంతో పనిచేసి మంచిపేరు పొందాలని తెలిపి యంపిడిఓకు ప్రత్యేక అభినందన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మానగ్రహిత యంపిడిఓ రామచంద్రరావు, కార్యాలయ అధికారులు షేక్ ఖాదరబీ, రమేష్, ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ రమేష్, పంచాయితీ కార్యదర్శి రాంప్రసాద్, వాణీ, సచివాలయంల సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## టైలరింగ్ ఉచితశిక్షణ కేంద్రం ప్రారంభం

పొదిలి,మేజర్‌న్యూస్ : మాగుంట చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి, వారి కుమారుడు యువ పారిశ్రామిక వేత్త మాగుంట రాఘవరెడ్డి వారి ట్రస్టు ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షన కేంద్రాన్ని పొదిలిలో ఏర్పాటు చేశారు. ఈశిక్షన కేంద్రాన్ని సోమవారం వైసీపీ నాయకులు




ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, భూమా రమేష్‌బాబు, కొత్తూరి శ్రీనివాసరావు, గెల్లి వెంకటేశ్వర్లరెడ్డి, పడిగిపాటి బిక్షాలరెడ్డి, లక్కిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం అందుబాటులో ఉంటా...

- నన్ను గెలిపించండి
- మండల వైసీపీ నాయకుల, కార్యకర్తల పరిచయ వేదికలో మంత్రి మేరుగ





సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జునతో, సంతనూతలపాడు మండల వైసీపీ నాయకులు, కార్య కర్తలు, అధికారులతో పరిచయ కార్యక్రమం సోమవారం సంతనూతల పాడు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మేరుగ నాగార్జునకు, దుంపా చెంచిరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, అధికారులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావచ్చు అని, రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరూ పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున వివిధ శాఖల అధికారుల నుండి శాఖల వారీగా వివరాలను, వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్ర మంలో ఓఎంసి మేయర్ గంగాడ సుజాత, సీనియర్ నాయకులు బొల్లినేని కిష్టయ్య, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, జెసిఎస్ ఇంచార్జ్ దుంపా యల్లమందా రెడ్డి, ఎంపిపి బుడంగుంట విజయ, వైస్ ఎంపీపీలు, కార్పొరేటర్లు, డైరెక్టర్లు, సర్పంచ్‌లు, సచివాలయం కన్వీనర్లు, అన్ని గ్రామాల నాయకులు, మండల అధికారులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మద్దిపాడు హైస్కూల్లో చదివినందుకుగాను పూర్వ విద్యార్థులు స్కూలుకు సంబంధించి చిన్న, చిన్న పనులు చేయుటకు ముందుకు రావడం అభినందనీయమని పూర్వ విద్యార్థి రిమ్స్ మాజీ డైరెక్టర్ బందెల అంజయ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ



కలయిక సమావేశంలో పాల్గొని అన్నారు. ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన పాలడుగు పుల్లయ్య మాట్లాడుతూ ప్రతివారు ఏ రంగంలో పనిచేసి మంచి గుర్తింపు పొందారో ఈ కలయిక ద్వారా తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధముగా చదివిన స్కూలుకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంకు తోడ్పాటు అందిస్తున్న కంచి జైపాల్ రెడ్డి, గంగిశెట్టి నరసింహారావు, జి ఎస్ రంగనాయకులు, ఎన్. సుబ్బరామిరెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్లో సభ ఏర్పాటు చేసుకొనుటకు సహాయ సహకారాలు అందించినందుకు శ్రీ కోటిరెడ్డి మాస్టర్‌కి, సహచర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఆత్మీయ కలయికకు వచ్చిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు 70 మంది ముందుగా సరస్వతీ మాత విగ్రహానికి, శ్రీ కడియాల యానాదయ్య విగ్రహానికి పూల మాలలు వేశారు. ఆత్మీయ కలయిక సభకు విచ్చేసిన వారిలో 10 మంది సీనియర్లని సత్కరించి బ్యాగులు ఇచ్చారు.

## 2వ రోజు కొనసాగిన ఇమ్మడి కాశీనాథ్ పాదయాత్ర

మార్కాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్కాపురం పట్టణం నుంచి మొదలైన వెలిగొండ ప్రాజెక్ట్, ప్రత్యేక జిల్లా కోసం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ తలపెట్టిన



పాదయాత్ర రెండవ రోజు పెద్దయాచవరం నుంచి మన్నంవారిపల్లే, నాయుడిపల్లె మీదుగా రాయవరం నుంచి కలుజువ్వలపాడు వైపుగా జనసంద్రంతో విజయవంతంగా సాగుతుంది. ఈ పాదయాత్రకు మద్దతుగా అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు దారి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, మార్కాపురం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవస్థానం చైర్మన్‌గా ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండెపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా త్రిపురాంతకం దేవస్థానము చైర్మన్‌గా నియామక పత్రంను యర్రగొండపాలెం ఆర్యవైశ్య నాయకులు ఇమ్మడి శెట్టి వెంకట సుబ్బారావు అందుకున్నారు. త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ కార్య నిర్వహణ అధికారి చెన్నకేశవరెడ్డి వారి తమ్ముడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉభయ దేవాలయాల హుండీల లెక్కింపు

### - ఆదాయం రూ.27,06,701లు

త్రిపురాంతకం,మేజర్ న్యూస్. జిల్లాలోనిసుప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ మత్ బాలాత్రిపురసుందరి దేవి, శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి ఉభయ దేవాలయాల లెక్కింపు కార్యక్రమం దేవాలయాల కార్య నిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారి



ఆలయంలోజరిగింది. శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామివారి హుండీ ఆదాయం తొమ్మిది లక్షల 47 వేల 291 రూపాయలు కాగా శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి హుండీ ఆదాయం 17 లక్షల 59 వేల 410 రూపాయలు ఆదాయం 4 నెలల నాలుగు రోజులకు వచ్చిన ఆదాయం మొత్తం 27 లక్షల 6వేల 701 రూపాయలు ఆదాయంగా వచ్చినట్లు చెన్నకేశవరెడ్డి తెలిపారు లెక్కింపు కార్యక్రమంలో మార్కాపురం డివిజన్‌కు చెందిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి బి.నాగమల్లేశ్వరరాజు పరిశీలకులుగా వ్యవహరించారు కాగా మరికొందరు మహిళా భక్తులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నర్సింగోలులో గంగా పార్వతి దేవి గ్రామోత్సవం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ దేవస్థానం ధర్మ ప్రచార వారోత్సవాల సంద ర్భంగా సోమవారం నాలుగో రోజున మండల పరిధిలోని నర్సింగ్ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగరూప సనీశ్వరులు ఆలయంలో ఉన్న గంగా పార్వతి దేవిని గ్రామోత్సవం గ్రామంలో ఆలయ కార్యనిర్వాణాధికారి ఆర్.శివశంకరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. దీంతో భక్తులు నర్సింగ్ హెూల్ గ్రామంలో గ్రామ ఉత్సవ కార్యక్రమం భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని మొక్కలు చెల్లించారు.

## చిలుకూరుపాడులో 10 మద్యం సీసాలు పట్టివేత




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలు కూరుపాడు గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ము తున్నట్టు జరుగుమల్లి పోలీసు లకు సమాచారం అందింది అయితే ఈ విషయం తెలుసు కున్న జరుగుమల్లి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి మండలంలో బెల్ట్ షాపులపై దారులు చేపట్టగా చిలుకూరుపాడులో కామణి అఖిల్ కుమార్ అతని వద్ద పది మద్యం బాటిల్ స్వాధీనం చేసుకుని అతన్ని అదుపులోకి తీసుకున్నట్టు జరుగుమల్లి ఎస్సై తెలిపారు ఎవరైనా అనుమతులు లేకుండా బెల్ట్ షాపు నిర్వహిస్తే వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఎస్ఐ హెచ్చరించారు. గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాప్ నిర్వహించిన కోడిపందాలు ఆడిన పేకాటలు ఆడిన పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇంటి పన్ను ఖచ్చితంగా వసూలు చేయాలి - హెచ్ఓ కృష్ణారావు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో కులాలసర్వే వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ, పీఎం జేఏవై కార్డ్ల పంపిణీ ఇంటి పన్ను వసూళ్లపై పంచాయతీ కార్య దర్శులతో హెచ్ఓ కృష్ణారావు సమీక్షా సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్యశ్రీ కార్డు లు పంపిణీ, ఇంటి పన్ను వసూలు కులాల సర్వే పిఎం జెఏవై కార్డులు పంపిణీ త్వరతిగతన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివోఆర్‌డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం : ఆమంచి





మార్టూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ఇది వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మండల పరిధిలోనే ద్రోణాదుల గ్రామంలో నూతన గ్రామ సచివా లయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు, సిమెంట్ రోడ్లు, సిసి డ్రైనేజ్ కాలువలు, వాటర్ ప్లాంట్, 100కె విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఆమంచి కృష్ణమోహన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో దేశంలోనే సంక్షేమం అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. 2019లో సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత సంచలన నిర్ణయాలు తీసుకొని, ప్రతిపక్షాలు విమర్శించలేని విధంగా రాష్ట్రంలో తన మార్కు చూపారు. గత ప్రభుత్వంలో మౌలిక వసతులు, అభివృద్ధి, సంక్షేమం మరిచారని ఎద్దేవా చేశారు.ఈ నాలుగేళ్లలో నాలుగు పోర్టులు నిర్మాణం,పోలవరం 90 శాతం పనులు పూర్తిచేసుకుని శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. 2024లో దేవుడు దీవెనలతో ప్రజల ఆశీస్సులతో అధికారం లోకి వస్తున్న వైసిపి ప్రభుత్వం మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీసుకెళ్ళేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రవిచంద్ర సన్నీ, గడ్డం మస్తాన్వలి, పఠాన్ కాలేశా వలి, కారుచోలా సులేమాన్, సత్యనారాయణ, ఏసోబు, ఎంపీటీసీ సురేష్ బాబు, సొసైటీ చైర్మన్ మాగులూరి రాధాకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీనివాస రావు, ఎంపరాల శ్రీనివాసరావు, చేబ్రోలు వెంకటేశ్వరరావు, కోటగిరి మార్కం డేయులు, రాజుగారి పాలెం సర్పంచ్ తిరుపతి రాజు, ఉప్పలపాటి అనిల్, అడపా సుధాకర్,డేగరమూడి వీరయ్య చౌదరి, పూనూరు సర్పంచ్ సుధాకర్, తాటివారిపాలెం సర్పంచ్ వేణు, బొబ్బేపల్లి కోటేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రతి లోక్‌సభ పార్లమెంటులో మూడు అసెంబ్లీ సీటు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ దేవి దర్శనానికి వెళ్తూ



దోర్నాల మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల కాశి యాదవ్ జాతీయ అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్‌ని ఘనంగా సన్మానించడం జరిగింది. బీసీ సమస్యల పైన విలేకరుల సమావేశం నిర్వహించి రేపు జరగబోయే ఎలక్షన్లో అన్ని పార్టీలు కూడా రిజర్వేషన్ ప్రకారం బీసీలకు లోకసభ పార్లమెంటు స్థానాలని కేటాయించవలసిందిగా మా ప్రధానమైన డిమాండ్. బీపీ మండల ప్రవేశపెట్టిన రిజర్వేషన్లు అమలుపరచవలసిందిగా ఈ పత్రిక సమావేశంలో తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం అధ్యక్షులు లింగాల కాశీ యాదవ్ ప్రధాన కార్యదర్శి కన్నెగంటి వెంకటేశ్వర్లు బీసీ నాయకులు మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, కొండయ్య, రమేష్, శివ, రాఘవేంద్ర, రవీంద్ర, పాముల సైదులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.



## ఏపీకి మేలు జరగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి

బల్లికురవ, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ బాగు కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయంలో వాలంటీర్లు తో ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగడంతోపాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధి జరగాలంటే జగన్ మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిగా కొనసాగించాలన్నారు.గ్రామ వాలంటీర్లు ప్రతి ఇంటి తలుపు తట్టి నాలుగేళ్లలో చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వాలంటీర్లు ప్రచారం నిర్వహించాలన్నారు.వచ్చే రెండు నెలలు పార్టీకి చాలా కీలకమని అన్నారు.ఈ సమావేశానికి మండల ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి జట్పిటిసి సభ్యులు చింతల శ్రీనివాస్,మండల నాయకులు కట్టా సుధాకర్,కల్లి ప్రసాద్ రెడ్డి,ఏల్చూరి రవీంద్ర,హరిబాబు,ధూళిపాళ్ల రామయ్య,మాదాల శివన్నారాయణ,జూపల్లి రాఘవరావు,టి.నరేష్ వందలాది మంది పార్టీ కార్యకర్తలు,వాలంటీర్లు,ప్రత్యేకించి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు

# నిబద్ధత గల వ్యక్తి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి: ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూర్ తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆసరా సంబరాల్లో భాగంగా మహిళలకు చెక్కులను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అందజేశారు. వెలుగు, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలో నాలుగో విడత ఆసరా కింద 7.37 కోట్ల రూపాయలు రాష్ట్రంలో మొత్తం పై పట్టణంలో ఉన్న పొదుపు గ్రూపులకు సంబంధించి 25570 కోట్ల రూపాయల్ని ఆసరా కింద మహిళల ఖాతాలలో జమ చేయడం జరిగింది అన్నారు. కందుకూరు పురపాలక సంఘం మెప్మా నందు 7.36 కోట్ల రూపాయలు పొదుపు సంఘాల గ్రూపు సభ్యులకు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండగ వాతావరణం కనిపిస్తోంది డ్వాక్రా అక్క చెల్లెమ్మలు మోకంలో వెలుగు ఒక చిరునవ్వు కనిపిస్తుంది రాష్ట్ర వ్యాప్తంగా అక్క చెల్లెమ్మలు కళలు కన్నా స్వరాజ్యం తెచ్చినా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అక్క చెల్లెమ్మలు తరుపున అభినందనలు తెలిపారు. 2019 ఏప్రిల్ 11 వ తేదీ వరకు మహిళల సంఘాల రుణాలు ఎంత బకాయి ఉంటే అంత బకాయి నాలుగు విడుదలలో నేను చెల్లిస్తాను అని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలు ఇది ఒక ప్రధానమైనది ఈ హామీని ఈరోజు తోటి పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామన్నారు. కొంతమంది మొదటిసారి రుణమాఫీ చేశాడు ఇంకా ఏమి చేస్తాడులే అన్నారు రెండోసారి తర్వాత కరోనా వచ్చింది ఇంక రుణమాఫీ చెయ్యడు అన్నారు మూడోసారి డబ్బులు లేవు ఇంకా ఏమి చేస్తాలే అన్నారు నాలుగో విడత ఎలక్షన్స్ వస్తున్నాయి ఎలక్షన్ కోడ్ వచ్చింది ఇంకా చేయరు అన్నారు చెప్పిన హామీని ఒక నిబద్ధత కలిగిన వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి ఆ మాటను నిలబెట్టుకుంటూ ఎన్ని కష్టాలు వచ్చినా అక్కాచెల్లెల ముఖాలలో చిరునవ్వులు చూడటం కోసం మాట నిలబెట్టుకున్నారు అనిపేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మాట నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి మన ప్రియతమ నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా నా అవ్వ తాతలకు జనవరి ఫస్ట్ నుంచి 3000 రూపాయలు పెన్షన్ ఇస్తున్న ఘనత కూడా మన జగన్మోహన్ రెడ్డిదక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఇంటూరిసుశీల, కమీషనర్ ఎస్ మనోహర్, ఎంపిడిఓ విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ లు పరిశీలించిన సిఐ నరసింహారావు

బల్లికురవ, మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ బూత్ లను సంతమాగులూరు సిఐ కె నరసింహారావు,బల్లికురవ ఎస్సై వేమన సందర్శించారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిశీలన కొరకు సోమవారం మండలంలోని బల్లికురవ, గుంటుపల్లి,



అంబడిపూడి,వల్లాపల్లి,వేమవరం,ఉప్పుమాగులూరు,కోటావారిపాలెం,కొప్పె రపాలెం పాఠశాలల పోలింగ్ కేంద్రాలను సిఐ నరసింహారావు ఎస్సై వేమన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కరెంటు, ఫర్నిచర్, నీటివసతి, మూత్రశాలలు,వృద్ధులు దివ్యంగుల కొరకు రాంపులను పరిశీలించారు. అదేవిధంగా ఎన్నికలకు కావలసిన ఏర్పాట్లను ముందస్తు పరిశీలించాలని వారు తెలిపారు.

## జనసేనలోకి జడా బాలనాగేంద్రయాదవ్

### పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికిన నాదెండ్ల మనోహర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జడా బాల నాగేంద్ర యాదవ్ జనసేన లోకి చేరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. జడా బాల నాగేంద్ర యాదవ్ రాజకీయ నేపథ్యం చూస్తే 1990-95 వరకు ఒంగోలు సిఎస్ఆర్ శర్మ కాలేజీలో పియస్‌యఫ్ అనే విద్యార్థి సంస్థకు నాయకత్వం వహిస్తూ 1993 లో కాలేజీ ప్రెసిడెంట్‌గా పోటీ చేశరు. 1995లో స్వర్గీయ ఎంపి మాగంట సుబ్బరామి రెడ్డి ఆదేశానుసారంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్‌గా గెలించారు. కౌన్సిలర్ పట్టణ సమస్యలపై పోరాటాలు చేశారు. 1997లో యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీగా 4 సంవత్సరాలు పని చేశారు. 2005 టు 2008 వరకు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశంపార్టీ ఒంగోలు పట్టణ అధ్యక్షునిగా పని చేశారు. 2011లో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అయిన తర్వాత ఒంగోలు నగర పార్టీ అధ్యక్షునిగా పని చేశారు. 2012 టు 2014 వరకు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జిల్లా అధ్యక్షునిగా పని చేశారు.

## అర్హులందరికి ఇళ్ల పట్టాలను అందజేస్తాం

### వలేటివారిపాలెంలో ఇళ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే బాలినేని



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అర్హులందరికి ఇళ్ల పట్టాలు అందజేస్తామని మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వలేటివారిపాలెంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి బాలినేని ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఈ గ్రామంలో ఇల్లు పట్టాల పంపిణీ విషయంలో కొంత సాంకేతిక సమస్య ఉండటం వల్ల ఆలస్యం అయ్యిందన్నారు. మంచి లేఔట్‌లో ఇళ్ల స్థలాలు అందిస్తున్నామని, ఇల్లు నిర్మాణం చేసుకోవాలని సూచించారు. మొదటి నుండి ఎవరు ఓట్లు వేసిన, వేయకపోయినా గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలు తీర్చడమే నాకు తెలుసు అని బాలినేని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పంచమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఆగకూడదని అలాంటి వారు ఎవరైనా ఉంటే సచివాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు చుండూరి రవిబాబు, జడ్పిటిసి కోమలేశ్వరి, ఎంపీపీ మల్లిఖార్జున రెడ్డి, ఎంఆర్‌వో మురళి, ఎంపిటిసీ ఉష రాణి, సర్పంచ్ రాఘవ, ఎంపిడిఓ అజిత, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడీపికి పట్టం కట్టండి

### అభివృద్ధికి బాటలు వేసుకుందాం

### చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యం

### 45వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్' 'బాబు షూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ' కరపత్రాలు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టండి, అభివృద్ధికి బాటలు వేసుకుందామని మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని నగరంలోనిలోని 45వ డివిజన్‌లో నిర్వహించారు. దామచర్ల ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. అధికారంలోకి టిడిపి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.వెంకటేశ్వర్‌రెడ్డి, బండారు మదన్, వేమూరి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు అరిటిపల్లి చెంచిరెడ్డి, పగిడి రాములు, యాదల రాధా, తోక వీరయ్య, గోళ్ళ వెంకటేశ్వర్లు, రావుల పద్మజ, కే.కుసుమకుమారి, పసుపులేటి సునీత, టీ. రమాదేవి, షైక్ హాజీమునిషా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్'లో జేసీ శ్రీనివాసులు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాల్లో జరిగిన 'స్పందన' 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి విన్నతులను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో 236 అర్జీలు వచ్చాయన్నారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**కొన్ని అర్జీలను పరిశీలిస్తే...**

1. పొన్నలూరు మండలం, రెడ్డిపాలెం గ్రామం నుండి డి. బ్రహ్మయ్య ఫోన్ చేసి, నాకు వైఎస్ఆర్ జలకళ పథకం కింద బోరు మంజూరు కావడం జరిగిందని, సర్వే కూడా చేశారని, అయితే ఇప్పటివరకు బోరు వేయలేదని, త్వరగా బోరు వేయాలని జాయింట్ కలెక్టర్ ను కోరగా, ఈ విషయమై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సదరు సమస్యను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి ను ఆదేశించారు.



2. పొన్నలూరు మండలం, రెడ్డిపాలెం గ్రామం నుండి డి. దత్తాత్రేయ ఫోన్ చేసి, నాకు వైఎస్ఆర్ జలకళ పథకాన్ని వర్తింప చేయాలని జాయింట్ కలెక్టర్ ను కోరగా, ఈ విషయమై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సదరు సమస్య ను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి ను ఆదేశించారు.

3. కనిగిరి మండలం, పునుగోడు గ్రామం నుండి ఎం. సుబ్బారెడ్డి ఫోను చేసి, నాభూమి సర్వే నెంబరు 272లోని ఖాతా నెంబరు 1206 ఉందని, ఆన్‌లైన్‌లో 1బి రావడం లేదని, ఆన్ లైన్లో 1బి వచ్చేలా చూడాలని జాయింట్ కలెక్టర్‌ను కోరగా, ఈ విషయమై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ, సదరు సమస్యను పరిశీలించి, పరిష్కరించాలని, కనిగిరి తహసీల్దార్‌ను అదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరప్రసాద్, ఝాన్సీ లక్ష్మి, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంతో మున్సిపల్ యంత్రాంగం చెలగాటం

### 15వ డివిజన్‌లో 76వ రోజు జన చైతన్య యాత్ర బృందం పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 15వ డివిజన్‌లో సోమవారం 76వ రోజు జన చైతన్య బృందం పర్యటించింది. డివిజన్ అధ్యక్షులు మర్రిపూడి విజయ్, ఉంగరాల సాయి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లారు. డివిజన్‌లోని వెంకయ్య స్వామి లైన్‌లో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్యంగా జనసేన పార్టీ జనచైతన్య యాత్ర బృందం ముందు తీసుకొని వచ్చిన సమస్య ఒక్కటే మున్సిపల్ యంత్రాంగం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కాలువల్లో మురుగునీరు నిలిచిపోవడంతో, దోమల స్వైర విహారంతో రోగాల బారిన పడుతున్నామని జన చైతన్య యాత్ర బృందం ముందు వారి గోడును తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ సంబంధిత అధికారులు దృష్టికి మన ప్రాంత సమస్యలను తీసుకొని పోయి పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు మొహమ్మద్ యూనిస్, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి ఆకుపాటి ఉష, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఉంగరాల వాసు, తన్నీరు ఉష, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, జనసేన నాయకులు ప్రసాద్ ఉంగరాల, అవినాష్ పర్చూరి, అనిల్ కుమార్ వినుకొండ, వీర మహిళలు మాధవి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## బత్తిన నరసింహారావుకు భారత సేవారత్న అవార్డు ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొదిలి వాసి దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిన నరసింహారావుకు విశాఖపట్టణంలో అరుదైన గౌరవ సత్కారం లభించింది. విశాఖపట్టణంలోని ప్రముఖ సంస్థ తాను బెల్లీ ఫౌండేషన్ వారి సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా పొదిలిలో ఇటీవల నూతనంగా దివ్యాంగ రక్షక్ ఫౌండేషన్ స్థాపించి పేదలకు, దివ్యాంగులకూ, అనాధలకు స్వచ్ఛందంగా సేవలు చేస్తున్న బత్తిన నరసింహారావును భారత సేవా రత్న పేరుతో అవార్డ్, సర్టిఫికెట్, శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా సంస్థ ఛైర్మెన్‌కు నరసింహా రావు తాను చేస్తున్న సేవలను గుర్తించి సత్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అరుదైన పురస్కారం భవిష్యత్‌లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సహకరిస్తుందని తెలిపారు.